ప్రజాశక్తి
శనివారం 30 మార్చి 2024 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

మాట్లాడుతున్న వెంకట్రావు

కార్పొరేట్లు, పాలకులు కుమ్మక్కై..

దేశ సంపదను దోచుకుంటున్నారు..

లెనిన్ శతవర్ధంతి ఉత్సవాల సెమినార్‌లో ప్రజాశక్తి మాజీ సంపాదకులు వెంకట్రావు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ప్రపంచీకరణ, సరళీకరణ ఆర్థిక విధానాల ద్వారా కార్పొరేట్లు, పాలకులు కుమ్మక్కై దేశ సంపదను దోచుకుంటున్నారని, లెనిన్ స్ఫూర్తితో దేశంలో కార్పొరేట్‌ల దోపిడికి వ్యతిరేకంగా కార్మిక, కర్షక పోరాటాలు ఉధృతం చేయాలని ప్రజాశక్తి మాజీ సంపాదకులు ఎస్.వెంకట్రావు పిలుపునిచ్చారు. కామ్రేడ్ లెనిన్ శత వర్ధంతి ఉత్సవాలు సందర్భంగా 'సమకాలిన పరిస్థితులు.. లెనిన్ సూత్రీకరణ' అనే అంశంపై సిపిఎం జిల్లా కమిటి శుక్రవారం సుందరయ్య భవన్‌లో సెమినార్ నిర్వహించింది. సెమినార్‌కు సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జివి. కొండారెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా ఎస్.వెంకట్రావు మాట్లాడారు. దేశంలో కార్పొరేట్ శక్తుల దోపిడీ పెరిగిందని వివరించారు.కార్పొరేట్లను దేశంలోని అధికార బిజెపి పెంచి పోషిస్తోందన్నారు. బిజెపి పాలనలో అన్ని రకాల వ్యవస్థలూ ధ్వంసం అయ్యాయని చెప్పారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు అమ్మేస్తోందన్నారు. దేశంలో అనేక ప్రభుత్వ రంగ సంస్థలు బిజెపి పాలనలో కార్పొరేట్ శక్తుల చేతుల్లోకి వెళ్లాయని చెప్పారు. దేశ సంపద కొంతమంది ధనవంతుల వద్దనే పోగుపడుతోందని పేర్కొన్నారు. ప్రభుత్వాలను శాసించే స్థాయికి కార్పొరేట్ శక్తులు ఎదిగాయని చెప్పారు. బిజెపి ప్రభుత్వం మతోన్మాద విస్తరణే అజెండాగా పనిచేస్తూ ప్రజా సమస్యలను గాలికొదిలేసి ▶ 2లో

దర్శి అభ్యర్థిగా గొట్టిపాటి లక్ష్మీ

- ఒంగోలు ఎంపీ అభ్యర్థిగా మాగుంట
- తెలుగుదేశం ఫైనల్ జాబితా విడుదల

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

తెలుగుదేశం నుంచి జిల్లాలో పోటీచేసే అభ్యర్థులు అందరూ తేలిపోయారు. శుక్రవారం నాడు విడుదల చేసిన ఆఖరి జాబితాలో ఒంగోలు ఎంపీ అభ్యర్థిగా మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఇప్పటివరకూ ఉత్కంఠగా ఉన్న దర్శి నియోజకవర్గ అభ్యర్థిగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పేర్లను ప్రకటించారు. దీంతో జిల్లాలో తెలుగుదేశం అభ్యర్థులందరూ తేలిపోయారు. పోటీకి సిద్ధమయ్యారు. ఇప్పటికే దర్శి అభ్యర్థి మినహా అందరూ ప్రచారంలో ఉన్నారు. మూడు జాబితాల్లో అందరూ ఖరారయ్యారు. ఒంగోలు ఎంపీ అభ్యర్థిగా తిరిగి మాగుంట శ్రీనివాసులరెడ్డినే పోటీలోకి దింపారు. చంద్రబాబు సూచనమేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు చర్చ సాగుతోంది. అయితే ఎంపీ మాగుంట తన కుమారుడు రాఘవరెడ్డిని పార్లమెంటుకు పోటీ చేయించాలని ఇటీవలే ప్రకటించారు. ఆయన నియోజకవర్గాల్లో పర్యటించారు. పలు కార్యక్రమాల్లో అభ్యర్థిగానే పర్యటనలు చేశారు. అయితే చంద్రబాబు సూచనతో ఆయనకు బదులు మళ్లీ మాగుంట శ్రీనివాసులరెడ్డి బరిలోకి దిగుతున్నారు. ఈ పాటికే ఆయన ఎన్నికల వ్యవహారాల్లో ఉన్నారు. తెలుగుదేశం నేతలతో కలిసి పలు కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ఇక ఇప్పటివరకూ దర్శిపై ఉత్కంఠ కొనసాగింది. మాజీ మంత్రి శిద్దా రాఘవరావు కోసం పార్టీ నుంచి ఎదురుచూశారు. ఆయన ఎటూ తేల్చలేక పోయారు. తాడేపల్లికి పిలిచాక ఆయన వెనుకడుగు వేశారు. దీంతో తెలుగుదేశం అధినేత చంద్రబాబు అక్కడ టిక్కెట్టు కోసం ఆశించే వారిపై అభిప్రాయ సేకరణ చేశారు. అన్ని కోణాల్లో పరిశీలించి చివరికి గొట్టిపాటి నరసయ్య కుమార్తె డాక్టర్ లక్ష్మిని ఖరారు చేసి ప్రకటించారు. ఆమె బాబాయిగా ఉన్న అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ సిఫార్సుతోనే వీరికి టిక్కెట్ దక్కింది. వీరికి టిక్కెట్టు ఇప్పించేందుకు చంద్రబాబుతో చాలా రోజుల క్రితమే మాట్లాడారు. మధ్యలో వేరే వారి పేర్లు పరిశీలనకు రావడంతో చంద్రబాబు ఇప్పటి వరకూ నిర్ణయం తీసుకోకుండా వేచిచూశారు. ఇప్పుడు అనివార్యంగా అభ్యర్థిని ప్రకటించాల్సి ఉన్నందున గొట్టిపాటి లక్ష్మిని ఖరారు చేశారు. ఈమె మాజీ ఎమ్మెల్యే ▶ 2లో

మాగుంట శ్రీనివాసులరెడ్డి

గొట్టిపాటి లక్ష్మీ

సెల్‌షాపులో భారీ చోరీ

- రూ.25 లక్షల విలువైన మొబైల్స్ అపహరణ
- రూ.నాలుగు లక్షల నగదు కూడా..
- అన్ని కోణాల్లో పోలీసుల దర్యాప్తు..

సెల్ ఫోన్ షాపు షెట్టర్ పగలగొట్టిన దృశ్యం (సర్కిల్‌లో).. షాపు వద్ద పరిశీలిస్తున్న సిఐ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఓ సెల్‌ఫోన్ షాపు తాళాలు పగలగొట్టి.. రూ.25 లక్షలు విలువైన ఫోన్లను, రూ.4 లక్షల నగదును దొంగలు అపహరించిన ఘటన ఒంగోలులో జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయానికి కూతవేటు దూరంలో జరిగింది.

ఒంగోలు నగరం, కర్నూల్‌రోడ్ ఫ్లైఓవర్ పక్కన ఉన్న శాంసంగ్ అక్షిత మొబైల్ షాప్ యజమాని అనంతశెట్టి శ్రీను గురువారం రాత్రి 11 గంటల వరకు వ్యాపార లావాదేవీలు ముగించుకొని సెల్ షాపును మూసి వేసి వెళ్లారు. ఉదయం 6 గంటల సమయంలో పేపర్ బాయ్ పేపర్ వేయటానికి వచ్చి చూడగా షట్టర్ పగలగొట్టి ఉండటంతో దుకాణ యజమానికి సమాచారం ఇచ్చారు. అక్కడికి చేరుకున్న యజమాని దుకాణంలోని రూ.4 లక్షల నగదు, రూ.25 లక్షల విలువైన స్మార్ట్ ఫోన్లు చోరీకి గురయ్యాయని గుర్తించి.. తాలూకా పోలీసులకు సమాచారం ఇచ్చారు. క్లూస్ టీమ్, పోలీసులు రంగంలోకి దిగి దొంగల వేలిముద్రలను సేకరించారు. షాపులో ఉండే సిసి కెమెరాలు పనిచేయకపోవటంతో పక్క షాపులోని సిసి కెమెరాలలో డేటాను సేకరించారు. అందులో దొంగలు షాపు షట్టర్‌ను పగలగొట్టి లోపలికి వెళ్ళిన దృశ్యాలు రికార్డు అయ్యాయి. గుర్తుతెలియని వ్యక్తులు షట్టర్ పగలగొట్టి షాపులో సుమారు రూ.25 లక్షలు విలువైన స్మార్ట్ ఫోన్లను అపహరించారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి సమీపంలో మొబైల్ షాపులో దొంగలు పడి స్మార్ట్ ఫోన్లను తీసుకెళ్లటంపై ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా తాలూకా సిఐ భక్తవత్సలరెడ్డి మాట్లాడుతూ శాంసంగ్ అక్షిత మొబైల్ షాపులో దొంగతనం జరిగినట్లు ఫిర్యాదు రావటంతో క్లూస్ టీమ్, పోలీసులు రంగంలోకి దిగి వివరాలు సేకరించారన్నారు. కేసును అన్ని కోణాలలో పరిశోధించి త్వరలోనే దొంగలను పట్టుకుంటామని సిఐ తెలియజేశారు.

ఎన్టీఆర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న దామచర్ల, మాగుంట

ఎన్టీఆర్ ఆశయ సాధనకు కృషి

- తెలుగు వారి ఆత్మగౌరవాన్ని కాపాడుతున్న బాబు
- టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధనరావు
- ఘనంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ఢిల్లీ వీధులలో చాటిన టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ఆశయాల సాధనకు కృషి చేస్తామని బిజెపి, టిడిపి, జనసేన కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధనరావు పేర్కొన్నారు. ఒంగోలులోని టిడిపి కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పార్టీ జెండాను ఆవిష్కరించారు. కేకును కోసి పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా దామచర్ల జనార్ధనరావు మాట్లాడుతూ తెలుగు వారి ఆత్మగౌరవం కోసం నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారన్నారు. పేదవారికి కూడు, గుడ్డ, గూడు నినాదంతో ▶ 2లో

దేశ సంపదను దోచుకుంటున్నారు..

(మొదటిపేజీ తరువాయి)

కార్పొరేట్ల జపం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో పేదరికం, నిరుద్యోగం నానాటికీ పెరిగిపోతుందని వివరించారు. మతోన్మాద బిజెపికి వ్యతిరేకంగా పోరాటాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. కార్మిక, కర్షక ఉద్యమాలను బలోపేతం చేయాలని చెప్పారు. కేంద్రీకృత ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని పిలుపునిచ్చారు. లెనిన్ మూలసూత్రాల ఆధారంగా కమ్యూనిస్టులు పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్, రాష్ట్ర కమిటీ సభ్యులు వై.సిద్ధయ్య, జాలా అంజయ్య, ఒంగోలు నగర కార్యదర్శి జి.రమేష్, తదితరులు పాల్గొన్నారు.

దర్శి అభ్యర్థిగా గొట్టిపాటి లక్ష్మి

(మొదటిపేజీ తరువాయి)

గొట్టిపాటి నరసయ్య కుమార్తె. నరసరావుపేటలో స్త్రీల వైద్య నిపుణురాలుగా మంచిపేరు సంపాదించారు. ఆమె భర్త కూడా వైద్యుడే. గొట్టిపాటి కుటుంబం రాజకీయాల్లో 1983 నుంచి కీలకపాత్ర పోషిస్తున్నందున ఈ కుటుంబంతో బంధుత్వం ఉన్న డాక్టర్ లక్ష్మి భర్తకూ రాజకీయాలపై ఆసక్తి పెరిగింది. ఎన్నికల్లో టిక్కెట్టు ఇప్పించాలని అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్‌ను కోరారు. ఆయన చంద్రబాబు వద్దకు తీసుకుపోయి మాట్లాడారు. తర్జనభర్జనల అనంతరం దర్శి నుంచి లక్ష్మీ పోటీ చేసేందుకు అవకాశం కల్పించారు. ఉమ్మడి ప్రకాశంలో గొట్టిపాటి కుటుంబం నుంచి ఇద్దరు పోటీలో ఉంటున్నారు. బాబాయి, కూతురు పక్కపక్కనే ఉన్న దర్శి, అద్దంకి నియోజకవర్గాల్లో ఎన్నికల బరిలో ఉంటున్నారు. ఈ ఎన్నికల్లో ఇదొక విశేషంగా చెప్పొచ్చు.

ఎన్టీఆర్ ఆశయ సాధనకు కృషి

(మొదటిపేజీ తరువాయి)

కిలో 2 రూపాయలకు బియ్యం పథకం, మహిళలకు ఆస్తిలో వాటా, బిసిలకు రాజకీయంగా రిజర్వేషన్లు వంటి ఎన్నో పథకాలకు శ్రీకారం చుట్టారన్నారు. తెలుగు ప్రజల గుండెలలో సుస్థిర స్థానం సంపాదించారన్నారు. ఎన్టీఆర్ ఆశయాలు, తెలుగువారి ఆత్మగౌరవాన్ని కాపాడటం కోసం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అహర్నిశలూ కష్టి చేస్తున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఎన్టీఆర్ స్ఫూర్తితో నారా చంద్రబాబు నాయుడు ఆశయ సాధన కోసం సుదీర్ఘ పాదయాత్ర చేపట్టి పార్టీ బలోపేతానికి కష్టి చేశారన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు, సైనికుల్లా పనిచేసి.. పార్టీని అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ నందమూరి తారకరామారావు బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి అహర్నిశలూ పనిచేశారన్నారు. పార్టీని స్థాపించిన 9 నెలల కాలంలో అధికారంలోకి తీసుకురావటం ఎన్టీఆర్‌కే సాధ్యమన్నారు. కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, మాజీ ఎమ్మెల్యే బాచిన చెంచు గరటయ్య, టిడిపి నాయకులు మంత్రి శ్రీనివాసరావు, రాచగర్ల వెంకట్రావు, టివి శ్రీరామమూర్తి, కొఠారి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

టంగుటూరు: తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని దేశ నలుమూలలా చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి అన్న నందమూరి తారకరామారావు అని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య కొనియాడారు. శు క్రవారం మండలంలోని తూర్పునాయుడుపాలెంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సత్య నాయకులతో కలిసి టిడిపి జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

టీడీపీలో చేరిన రాచర్ల వైస్ ఎంపీపీ

టీడీపీలో చేరిన వారితో అశోక్‌రెడ్డి

ప్రజాశక్తి-గిద్దలూరు

పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ ఇన్‌ఛార్జి ముత్తుముల అశోక్‌రెడ్డి సమక్షంలో రాచర్ల మండలం సత్యవోలు పంచాయతీ రంగారెడ్డిపల్లె గ్రామానికి చెందిన వైసిపి నాయకులు, రాచర్ల మండల వైస్ ఎంపీపీ ఈదుల సుజాత, తన అనుచరులు, గ్రామంలోని ముఖ్య నాయకులు మొత్తం 150 కుటుంబాలతో సహా అధికార పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అశోక్‌రెడ్డి వారికి టీడీపీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. వైసిపిని వీడిన వైస్ ఎంపీపీ సుజాత మాట్లాడుతూ తెలుగుదేశం హయాంలోనే మహిళా సంక్షేమం జరిగిందని నాడు ఎన్టీఆర్ ఆస్తిలో సమాన హక్కు కల్పిస్తే చంద్రబాబు హయాంలో మహిళలు ఆర్థికంగా బలోపేతం కావటానికి డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేశారని, రాజకీయ అవకాశాలు, మహిళలకు విద్యా అవకాశాలు, కేవలం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని నేడు టీడీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీలో చేరటం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరిన మాజీ గోళం పాలరాజు యాదవ్, జిల్లెల బాల వెంకటరెడ్డి, నర్సిరెడ్డి, దొనపాటి వెంకట నారాయణరెడ్డి, మాజీ సొసైటీ మెంబర్ ఈదుల రంగస్వామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'కుప్పం' దంపతులకు సన్మానం

కుప్పం ప్రసాద్ దంపతులను సన్మానిస్తున్న ఆలయ కమిటీ

ప్రజాశక్తి-సంతనూతలపాడు

సంతనూతలపాడులోని శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి వార్లకు శుక్రవారం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్, వైసిపి వాణిజ్య విభాగం రాష్ట్ర అధ్యక్షులు కుప్పం ప్రసాద్, వారి ధర్మపత్ని కుప్పం ప్రసన్న, తదుపరి వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ కుప్పం ప్రసాద్ దంపతులను ఘనంగా సన్మానించారు. తదుపరి ఆలయ నిర్మాణానికి సహాయ సహకారాలు అందించిన ఏ చెంచురత్నం సేవలను కుప్పం ప్రసాద్ కొనియాడి శాలువాతో సత్కరించారు. సంతనూతలపాడు ఆర్యవైశ్య యువకులను వారి సేవలను ఆయన కొనియాడారు. యువ నాయకులను దగ్గర ఉండి ఆలయ నిర్మాణ కార్యక్రమాన్ని దిగ్విజయం చేసినందుకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు ఏ చెంచురత్నం, ఉపాధ్యక్షులు గ్రంధే శరత్‌బాబు, సెక్రటరీ శిఖకొల్లి సుబ్బారావు, జాయింట్ సెక్రటరీ అమరావతి ధనశేఖర్, కోశాధికారి శిఖకొల్లి త్రినాథ్, గ్రంధి ఉదయ్ కిరణ్, భార్గవ్, సుబ్రహ్మణ్యం, సుధాకర్ ప్రకాశం ఆర్యవైశ్య సోషల్ మీడియా అధ్యక్షులు ఉదయ్ కుమార్, హరీష్, యువజన సంఘం నాయకులు, ఆర్యవైశ్య సంఘం సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

200 మద్యం బాటిళ్లు స్వాధీనం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం మండలంలోని గుర్రపుశాల గ్రామంలో స్పెషల్ ఎన్‌ఫోర్సుమెంట్ బ్యూరో ఇన్‌స్పెక్టర్ పి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో శుక్రవారం దాడులు నిర్వహించారు. ఒక డీపీఎల్ కేసు నమోదు చేశారు. 200 మద్యపు బాటిళ్లను, 12 బీర్లు, ఒక మోటారు సైకిల్ స్వాధీనం చేసుకున్నారు. అలాగే ఇద్దరు ముద్దాయిలను అరెస్టు చేశారు. స్పెషల్ ఎన్‌ఫోర్సుమెంట్ బ్యూరో ఇన్‌స్పెక్టర్ పి నాగేశ్వరరావు మాట్లాడుతూ యర్రగొండపాలెం ఎస్ఈబీ స్టేషన్ పరిధిలోని యర్రగొండపాలెం, త్రిపురాంతకం, పుల్లలచెరువు మండలాల్లో ఎక్కడైనా బెల్టు షాపులు నిర్వహించినా, నాటు సారా తయారీ, అమ్మకాలు జరుగుతుంటే పూర్తి వివరాలు తమకు తెలియజేయాలని తెలిపారు. సమాచారం ఇచ్చిన వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ దాడులలో ఎస్ఈబీ ఎస్ఐ వై మోహన్, డిటిఎఫ్ ఎస్ఐ కృష్ణారావు, కానిస్టేబుల్ ఎస్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

వైసీపీ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం

ప్రజాశక్తి-గిద్దలూరు

పట్టణంలోని శ్రీ సీతారామ కళ్యాణ మండపంలో నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి, మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి నాయకులు, కార్యకర్తలతో శుక్రవారం విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఒంగోలు వైసీపీ ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థి, గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు, బాలినేని ప్రణీత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, ఎమ్మెల్యే అన్నా రాంబాబు మాట్లాడారు. వచ్చే సార్వత్రిక ఎన్నికలలో గిద్దలూరు ఎమ్మెల్యే అభ్యర్థి నాగార్జునరెడ్డిని, ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిలను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ కడప లక్ష్మి, మున్సిపల్ వైస్ ఛైర్మన్లు ఆర్డీ రామకృష్ణ, కాతా దీపికా, మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్లు కోట నరసింహులు, ఎలేం వెంకటేశ్వర్లు, బాదం గోపాల్, వేమిరెడ్డి రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే

ప్రజాశక్తి-చీరాల

సిలువను ప్రదర్శిస్తున్న ఆంథోని చర్చి క్రైస్తవులు

క్రీస్తుయేసు ప్రేమ స్వరూపి అని, సర్వపాపాల విముక్తి కోసం ఆయన శిలువలో మరణించి తిరిగి పునరుత్థానుడయ్యాడని సెయింట్ ఆంథోని చర్చ్ ఫాదర్ ఏసురత్నం అన్నారు. శుక్రవారం గుడ్‌ఫ్రైడే సందర్భంగా చీరాల పట్టణం మరియమ్మ పేటలోని సెయింట్ ఆంథోని చర్చి ఆధ్వర్యంలో ఏసుక్రీస్తు సిలువ సన్నివేశాలను ప్రదర్శిస్తూ క్రైస్తవులు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ రైల్వే ఓవర్ బ్రిడ్జిపై నుంచి మరియమ్మ పేటలోని చర్చి వరకు కొనసాగింది. ఈ సందర్భంగా యేసు క్రీస్తు సిలువలో పలికిన ఏడు మాటలు జ్ఞాపకం చేసుకుంటూ ప్రార్థనా మందిరాలలో పాస్టర్లు వాటి అర్థాలను ప్రజలకు వివరించారు. అదేవిధంగా పట్టణంలోని సెయింట్ మార్క్స్ లూథరన్ చర్చి, పలు ప్రార్థనా మందిరాలలో పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా చర్చిల పాస్టర్లు, సంఘస్తులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ ఒంగోలు 3వ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

OS.No : 308/2020

Between:

పల్లా వెంకట కోటేశ్వరరావు ...... వాది

And

గార్ల పాటి వేణుగోపాల్ ....ప్రతివాది

To

ప్రతివాది

గార్లపాటి వేణుగోపాల్ S/o బుజ్జయ్య, హిందువు,30 సం.ల వయస్సు, వ్యాపారం R/o డోరు నెంబర్ 4-180 ఉలిచి గ్రామం, ఒంగోలు (మం) DMC ప్రకాశం జిల్లా.

పై తెలిపిన నెంబర్ దావాలో ప్రతివాది అయినా మీకు ఎన్ని పర్యాయములు సమనులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ఈ నోటీసును జారీ చేయడమైనది. మీరు ది:26-04-2024 న ఉదయం 10:30నిముషాలకు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని కోర్టు వారి ఎదుట హాజరై తమ ఆక్షేపణలు తెలుపుకొనవలయును లేని యెడల మీ పరోక్షమున తీర్మానింపబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

చీరాల

15-03-2024

వాయిదా : 26-04-2024

ఇట్లు

B.N. MURTHY ADVOCATE

B.S.N.L. Office Road,

CHIRALA-523 155

Cell: 93467 11020

College code:SSCP Estd:2016

SRI SRINIVASA COLLEGE OF EDUCATION

Darsi (V) (MD) Prakasam -523247

(Recognised by N.C.T.E and Affilited to Andhrakesari University)

Email:srisrinivasaedn@gmail.com,srisrinivasaeducationaldevelopmentsocity

Cell : 9618630999,9494247888

B.ED.ADMISSIONS NOTIFICATION -2023

CATEGORY -B (25%)-UNDER MANAGEMENT QUOTA &

SPOT ADMISSIONS (CATEGORY -A)

Applications are invited from Edcet -2023 qualified or Non EDCET candidate 's seeking admissions into two years B.Ed course for the year 2023-25 Applications can be obtained from the college website or office in person at working seats.CAT -B spot admissions will be conducted at college from 30/03/2024 to 03/04/2024 Interested candidates may come with original certificates and Tution fee.

Vacancy position: Category-B (Management quota) - 25 SEATS
Category-A (spot admissions). - 75 SEATS
EWS Quota - 10 seats

Secratary &Correspondent **Principal**

College code:SLDC Estd:2016

SRI LALITHADEVI COLLEGE OF EDUCATION

Rajampalli (V) Darsi (MD) Prakasam - 523247

(Recognised by N.C.T.E and Affilited to Andhrakesari University)

Hanumayan Educational Socity

Email:srilalithadevibedcollege@gmail.com, Cell : 9848688473,8919079681

B.ED.ADMISSIONS NOTIFICATION -2023

CATEGORY -B (25%)-UNDER MANAGEMENT QUOTA &

SPOT ADMISSIONS (CATEGORY -A)

Applications are invited from Edcet -2023 qualified or Non EDCET candidate 's seeking admissions into two years B.Ed course for the year 2023-25 Applications can be obtained from the college website or office in person at working seats.CAT -B spot admissions will be conducted at college from 30/03/2024 to 03/04/2024 Interested candidates may come with original certificates and Tution fee.

Vacancy position: Category-B (Management quota) - 25 SEATS
Category-A (spot admissions). - 75 SEATS
EWS Quota - 10 seats

Secratary &Correspondent **Principal**

మహారాజశ్రీ దరిశి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

FDP No: 74/2019

IN

O.S. No: 73/2014

చాగంరెడ్డి మాలకొండారెడ్డి (డైడ్) & వగైరా ... పిటీషనర్స్

వర్సెస్

కాకునూరి వెంకటేశ్వర్లు (డైడ్)& వగైరా ... రెస్పాండెంట్స్

To

R6 కొత్తపులి వెంకటేశ్వర్లు @ కర్రెయ్య S/o. (లేటు) రాములు, అన్నవరం గ్రామం, పొదిలి మండలం ప్రకాశం జిల్లా.

R12 కొత్తపులి ఓబుల్‌రెడ్డి, S/o. (లేటు) ఓబులు @ ఒక్కెయ్య, అన్నవరం గ్రామం, పొదిలి మండలం ప్రకాశం జిల్లా.

R14 కమ్మెత వెంకట సుబ్బమ్మ, W/o. రోశిరెడ్డి, అన్నవరం (పోస్ట్&గ్రామం), పొదిలి మండలం ప్రకాశం జిల్లా.

R15 కసిరెడ్డి రవణమ్మ, W/o. (లేటు)తిరుపతిరెడ్డి, సూదనగుంట (పోస్ట్&గ్రామం), పొదిలి మండలం ప్రకాశం జిల్లా.

R16 ఎనుమల సుబ్బాయమ్మ, W/o. సాంబిరెడ్డి, అన్నవరం (పోస్ట్&గ్రామం), పొదిలి మండలం ప్రకాశం జిల్లా.

పై నెంబర్ పిటీషనర్స్ మీపై ఫైనల్ డిక్రీ పరిహరము కోరి పిటీషన్ దాఖలు చేసియున్నారు. మీకు ఎమైన అక్షేపణలు వున్న ఎడల తే. 12-04-2024 దిన ఉదయం 10-30 ని॥లకు పై కోర్టు వారి ఎదుల హాజరై ప్రత్యక్షముగ గాని వకీలు ద్వారా గాని హాజరై తెలుపుకొనవలెను లేని ఎడల పై నెంబరు పిటీషన్ పరోక్షముగా తీర్మానం చేయబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది : 12-04-2024

దరిశి

తేది : 29-03-2024

కె. కోటి రెడ్డి

అడ్వకేట్, దరిశి

ప్రజాశక్తి
3
శనివారం 30 మార్చి 2024

పశువుల నీటి కోసం ఇక్కట్లు

- శిథిలావస్థలో నీటి తొట్లు
- పశు పోషకులకు తప్పని అవస్థలు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

పశువుల దాహార్తి తీర్చేందుకు నిర్మించిన నీటి తొట్ల నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వం ఐదేళ్లుగా నిర్లక్ష్యం ప్రదర్శించింది. ఫలితంగా అవి ధ్వంసమయ్యాయి. పశువులకు తాగునీటి వసతి లేకపోవడంతో రైతులు, పెంపకదారులు ఇబ్బందులు పడుతున్నారు. వేసవిలో రాయితీపై ఇచ్చే పశువుల దాణా, గడ్డి ఇవ్వకపోవడంతో పశుపోషకులు అవస్థలు ఎదు ర్కొంటున్నారు.

రోజురోజుకూ పగటి వేళ ఉష్ణోగ్రతలు పెరుగుతూనే ఉన్నాయి. చెరువులు, కుంటలు ఒట్టిపోయాయి. భూగర్భ జలాలు అడుగంటాయి. ఎండ వేడిమికి జీవాలు, పశువులు విలవిలలాడుతున్నాయి. వాటికి తాగేందుకు నీటి చుక్క జాడ కానరావడం లేదు. వేసవిలో పశువులకు నీటి వసతి కోసం గ్రామాల్లో నిర్మించిన నీటితొట్లు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. యర్రగొండపాలెం నియోజకవర్గ వ్యాప్తంగా గత ప్రభుత్వ హయాంలో 365 పశువుల నీటితొట్లు నిర్మించారు. వాటిల్లో చెత్తాచెదారం పేరుకుని, కంపచెట్లతో నిండిపోయాయి. చాలా చోట్ల అవి ధ్వంసమై పాడయ్యాయి. పశువులు అడవి, బీడు భూముల్లో మేతకు వెళ్లి సాయంత్రం ఇంటికి తిరిగి వచ్చే సమయంలో గ్రామాల్లోని నీటితొట్ల వద్దకు చేరుకుని దాహార్తి తీర్చుకునేవి. ప్రస్తుతం ఆ

నీటి అలమటిస్తున్న పశువులు

శిథిలావస్థకు చేరిన నీటి తొట్టి

అవకాశం లేదు.

ఐదేళ్లల్లో ఒక్కటీ నిర్మించలేదు..

గత టిడిపి ప్రభుత్వ హయాంలో ఉపాధి హామీ పథకం నిధులతో ప్రతి పంచాయతీలోనూ రెండు, మూడు పశువుల నీటితొట్లను నిర్మించారు. ఒక్కో తొట్టికి రూ.20,000 వెచ్చించారు. వీటిని గ్రామంలోని ఉపరితల నీటి ట్యాంకుల వద్ద ఏర్పాటు చేసి ఉదయం, సాయంత్రం నీళ్లు నింపేలా చర్యలు తీసుకున్నారు. వారం వారం తొట్టిలను పంచాయతీ కార్మికుల ద్వారా శుభ్రం చేయించి, స్వచ్ఛమైన తాగు నీరందించేలా చర్యలు తీసుకున్నారు. దీంతో పశువులకు అంటూ రోగాలు రాకుండా అడ్డుకునేలా చేశారు. వేసవిలో వాటికి తాగేందుకు నీరు లభించేది. ప్రస్తుత వైసిపి ప్రభుత్వంలో కొత్తవి నిర్మించలేదు. ఉన్న వాటి నిర్వాహణ గురించి పట్టించుకోలేదు. దీంతో పశువుల నీటితోట్లు పగుళ్లు ఏర్పడి ఆధ్వానంగా తయారయ్యాయి.

నానాటికీ తగ్గుతున్న పశుజాతి..

గత ఏడాది వర్షాలు సకాలంలో కురవకపోవడంతో అడవిలో పచ్చదనం పూర్తిగా తగ్గిపోయింది. బోర్ల వద్ద గడ్డిసాగు కూడా గణనీయంగా తగ్గింది. దీంతో పశువుల మేత కరవైంది. దీనికి తోడు ఎండు గడ్డి ధర భారీగా పెరిగింది. ట్రాక్టర్ గడ్డి సుమారు రూ.13 వేల నుంచి రూ.15 వేల వరకు ఉంది. అది కూడా దొరకడం లేదని పాడి రైతులు వాపోతున్నారు. గొర్రెలకు పచ్చగడ్డి అందించలేక అడవిలో ఎండుగడ్డే వాటికి అందిస్తున్నారు. టిడిపి హయాంలో అయితే గడ్డి పెంచేందుకు ప్రభుత్వం రాయితీతో కూడిన ప్రోత్సాహాన్ని అందించింది. దీంతో మేతకు సమస్య ఉండేది కాదని వారు పేర్కొంటున్నారు. ఈ ప్రభుత్వం నుంచి సరైన ప్రోత్సాహం కొరవడటంతో నానాటికి గ్రామాల్లో పశుజాతి తగ్గుతోందని అధికార గణంకాలు పేర్కొంటున్నాయి.

నీటి తొట్లు నిర్మించాలి

రెడ్డే నాయక్, రైతు, పిల్లికుంట తాండా

పశువులకు తాగునీరు అందించేందుకు నీటి తొట్టెలు నిర్మించాలి. నీటి తొట్టెలు లేని కారణంగా పశువులు ఇంటికి వచ్చే వరకూ నీళ్లు తాగేందుకు సౌకర్యం లేదు. దీంతో చాలా పశువులు వేసవిలో గొంతెండి మృత్యువాత పడుతున్నాయి. గత ప్రభుత్వంలో నిర్మించిన నీటి తొట్టెలన్నీ మరమ్మతులకు గురయ్యాయి. వాటిని పట్టించుకున్న నాధుడే లేడు.

పశువులకు నీరందించాలి

బాశం రమణారెడ్డి, రైతు, మురారిపల్లి

పశువులు మేతకు వచ్చి వెళ్లే సమయంలో నీరు లేక అల్లాడుతున్నాయి. దీనికి తోడు వేసవి కావడంతో కుంటలు, చెరువులు ఒట్టిపోయాయి. బోర్లలో నీటి మట్టం పడిపోయింది. పశువుల ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని ఉపాధి నిధులతో నీటి తొట్లు నిర్మించాలి. వాటి పర్యవేక్షణను పంచాయతీలకు అప్పగించి పశువులకు నీటి సౌకర్యం కల్పించాలి.

మృతిచెందిన రామారావు

బైకులు ఢీకొని వ్యక్తి మృతి

మరో వ్యక్తికి తీవ్రగాయాలు

ప్రజాశక్తి-ముండ్లమూరు

బైకులు ఢీకొన్న ఘటనలో ఓ వ్యక్తి మృతి చెందాడు. మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన మండల పరిధిలోని పెదరావిపాడు-వేంపాడు రహదారిలో శుక్రవారం చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం... వేంపాడు గ్రామానికి చెందిన గోపనబోయిన రామారావు (40) తమ మిరప తోటలో పనిచేస్తున్న కూలీలకు టిఫిన్ తీసుకొచ్చేందుకు బైకు ముండ్లమూరు వస్తున్నాడు. అదే సమయంలో రావిపాడు గ్రామానికి చెందిన ఉలవ మల్లికార్జున్ బైకుపై అద్దంకి వెళ్తున్నాడు. ఘటన స్థలం వద్దకు వచ్చే సరికి రోడ్డు మలుపు వద్ద రెండు బైకులు ఢీకొన్నాయి. దీంతో గోపనబోయిన రామారావు అక్కడిక్కడే మృతి చెందాడు. మల్లికార్జునకు తలకు బలమైన గాయాలు కావడంతో ఒంగోలు హాస్పిటల్‌కు తరలించారు. ముండ్లమూరు ఎస్ఐ ఆంజనేయులు ఘటనా స్థలాన్ని పరి శీలించారు. మతదేహాన్ని పోస్టు మార్టం నిమ్తిం దర్శి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మృతి చెందిన గుర్తుతెలియని వ్యక్తి

గుర్తు తెలియని వ్యక్తి మృతి

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ మండలం పాత శింగరాయకొండ పంచాయతీ పరిధిలోని జాతీయ రహదారి వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం శుక్రవారం లభ్యమైంది. అందిన వివరాల ప్రకారం.. సమారు 48 సంవత్సరాల వయస్సు కలిగిన ఓ వ్యక్తి రాయల్ హోటల్ సమీపంలో మృతిచెందాడు. వడ దెబ్బకు గురై మృతిచెంది ఉండవచ్చునని భావిస్తున్నారు. శింగరాయకొండ ఎస్ఐ శ్రీరామ్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతుడి చేతిపై శివ పద్మావతి అనిపచ్చబొట్టు ఉంది. మృతదేహం వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదు. పోస్టు మార్టం నిమిత్తం మృతదేహాన్ని కందుకూరు ఏరియా వైద్యశాలకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.మృతుడి ఆచూకీ తెలిసిన వారు తమకు సమాచారం అందించాలని ఎస్ఐ శ్రీరామ్ తెలిపారు.

ఘనంగా గుడ్‌ఫ్రైడే

ప్రజాశక్తి-దర్శి

స్థానిక సెయింట్ జేవియర్స్ ఉన్నత పాఠశాల పాస్టర్ ప్యారీ ఆధ్వర్యంలో గుడ్‌ఫ్రైడే నిర్వహించారు. ఈ సందర్భంగా గడియార స్తంభం సెంటర్ వరకూ ఏసుక్రీస్తు వేషధారణతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు చూపిన మార్గం అందరికీ అనుసరణీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌టిఆర్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి -కనిగిరి

కనిగిరి పట్టణంలోని అమరావతి గ్రౌండ్‌లో టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌టిఆర్ విగ్రహానికి టిడిపి కనిగిరి నియోజక అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ఆయన తనయుడు జయసింహారెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌టిఆర్ టిడిపిని స్థాపించి తెలుగువాడి కీర్తిని ప్రపంచవ్యాప్తంగా చాటారని తెలిపారు. అనంతరం టిడిపి సీనియర్ నాయకులు దొడ్డ వెంకట సుబ్బారెడ్డి, చింతలపూడి తిరుపాలు డాక్టర్ ఉగ్ర సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు తమ్మినేని శ్రీనివాసరెడ్డి, నాయకులు షేక్ ఫిరోజ్, తమ్మినేని వెంకటరెడ్డి, పిచ్చాల శ్రీనివాసరెడ్డి, నారపరెడ్డి శ్రీనివాసరెడ్డి, నారపరెడ్డి వెంకటరెడ్డి, చిలకపాటి లక్ష్మయ్య, నజుముద్దీన్, వీర నరసింహులు, కాసుల శ్రీరామ్ యాదవ్, ఈదర రవికుమార్ పాల్గొన్నారు.

మద్దిపాడు : టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆ పార్టీ మండల అధ్యక్షుడుమండవ జయంత్ బాబు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మద్దిపాడు గ్రామ అధ్యక్షుడు కడియాల రఘు బాబు, నాయకులు మండవ గోపి చంద్, కాకర్ల

ఎన్‌టిఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఉగ్ర

విజయ్, పోకూరి శ్రీనివాసరావు, రావి నరసింహారావు , సుద్దపల్లి అనిల్, రెబ్బవరపు ప్రభాకర్, వేల్పుల నాగరాజు, చింతల శ్రీను, పారా నరసింహారావు, చుండూరి చలపతి, రావి వరప్రసాద్, అంజి బాబు పాల్గొన్నారు.

సిఎస్ పురం : మండల పరిధిలోని మిట్టపాలెం గ్రామంలో టిడిపి ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కాకతీయ, కమ్మవారి సేవా అన్నదాన సత్రంలో సత్రం ప్రధాన కార్యదర్శి, నారాయణ స్వామి దేవస్థానం మాజీ ఛైర్మన్ పాములపాటీ మాధవప్రసాద్ ఆధ్వర్యంలో దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మిఠాయిలు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ అధ్యక్షుడు షేక్ నాబ్‌రసూల్, పి. నారాయణరావు, చావా సుబ్బయ్య, ఎలికా శేషమ్మ, వీరమ్మ, మాలకొండయ్య, బాలకేశవరెడ్డి, చావా శ్రీను, బాలనారాయణ, ప్రభాకర్ పాల్గొన్నారు.

టిడిపిలో చేరిన వారితో దామచర్ల సత్య

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-శింగరాయకొండ

టిడిపితోనే బడుగు బలహీన వర్గాల సంక్షేమం సాధ్యమని ఆ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య తెలిపారు. మండల పరిధిలోని సోమరాజు పల్లికి చెందిన 35 కుటుంబాల వారు వేల్పుల సింగయ్య అధ్యక్షతన రావినూతల ఏడుకొండలు, పొనుగోటి కొండయ్య ఆధ్వర్యంలో దామచర్ల సత్య సమక్షంలో శుక్రవారం టిడిపిలో చేరారు. ఈ కార్యక్రమంలో టిడిపి ప్రధాన కార్యదర్శి చీమకుర్తి కష్ణ, కూనపురెడ్డి సుబ్బారావు, మీంచాల బ్రహ్మయ్య, వెంకటరావు పాల్గొన్నారు.

కనిగిరి : కనిగిరి పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు కాపునాడు సంఘ నాయకుడు ఆర్. రామయ్య నాయుడు, పలువురు కాపు సంఘ నాయకులు పలువురు శుక్రవారం టిడిపిలో చేరారు. టిడిపి కనిగిరి నియోజక వర్గ అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బేదంశెట్టి వీరయ్య, ముండ్లమూరి మాలకొండయ్య, బైరపు క్రిష్ణ,చౌదంశ్రీనివాసులు, నారాయణ యోగయ్య, రావెళ్ల కోటేశ్వరరావు శ్రీకరం మాల కొండయ్య, నామ పుల్లయ్య, కంఠ వెంకటేశ్వర్లు, పసుపులేటి సుబ్బారావు, నున్న శ్రీనివాసులు, అజయ్, మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరా కాలనీకి చెందిన 31 మంది యువకులు టిడిపి కనిగిరి నియోజక వర్గ అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు తమ్మినేని శ్రీనివాసరెడ్డి, నాయకులు వీర నరసింహులు, నజుముద్దీన్, చిలకపాటి లక్ష్మయ్య పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వరికూట్టి అశోక్ బాబు

'మరోసారి గెలిపించాలి'

ప్రజాశక్తి - వేమూరు

సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరాయని, దీని దృష్ట్యా ప్రజలందరూ మరో సారి వైసీపీని గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని వైసిపి ఇన్చార్జి, ఎంఎల్ఎ అభ్యర్థి వరికూటి అశోక్ బాబు ధీమా వ్యక్తం చేశారు. అమృతలూరు మండలం కూచిపూడి గ్రామంలోని వైసిపి కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాను నియోజకవర్గానికి కొత్త వ్యక్తి అయినప్పటికీ ప్రజలంతా జగన్మోహన్‌రెడ్డిని, ఆయన పాలనను చూసి తనను ఆదరిస్తున్నారని పేర్కొన్నారు. తనతో పాటు కుటుంబం మొత్తం నిరంతరం ప్రజల వద్దకు వెళ్లి కలుస్తుండటంతో గమనించిన ఆనందబాబు కూడా నియోజకవర్గంలోనే నివాసం ఉండే వధంగా సిద్ధపడుతున్నట్లు తెలిసిందని అన్నారు. ఏ పార్టీ పాలనలో అభివృద్ధి జరిగిందో చర్చించటానికి వైసీపీ తరపున తాము సిద్ధంగా ఉన్నామని అన్నారు. కార్యక్రమంలో చుండూరు, అమర్తలూరు, వేమూరు, కొల్లూరు మండలాల వైసీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఎన్‌టిఆర్ నివాళి అర్పిస్తున్న గొట్టిపాటి రవికుమార్

ఎన్‌టిఆర్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి - పంగులూరు

స్థానిక టిడిపి కార్యాలయంలో టిడిపి 42వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్, బాపట్ల పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి టి కృష్ణప్రసాద్ పాల్గొన్నారు.

వాహనాలను తనిఖీ చేస్తున్న సీఐ కృష్ణయ్య

ముమ్మరంగా వాహన తనిఖీలు

ప్రజాశక్తి - అద్దంకి

ఎన్నికల నిబంధనలో భాగంగా పట్టణంలోని గుండ్లకమ్మ నది సమీపంలో సీఐ కృష్ణయ్య ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీ చేస్తున్నారు. ఎన్నికల నియమావలి అమలులో ఉండటంతో నగదు, మద్యం, ఇతర వస్తువులు తరలిస్తారనే సమాచారంతో తనిఖీలు నిర్వహిస్తున్నట్టు సీఐ తెలిపారు. ప్రత్యేక చెక్ పోస్టులు ఏర్పాటు చేశారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ఈపాటికే అనేక గ్రామాల్లో ఓటర్లతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రత్యేక పోలీసులు బలగాలతో కవాతుల నిర్వహించారు.

ఇఫ్తార్ విందులో బాలాజీ

ప్రజాశక్తి - పర్చూరు

భోజనం వడ్డిస్తున్న యడం బాలాజీ

స్థానిక పెద్ద మసీద్ నందు ముస్లిం మత పెద్దల ఆహ్వానం మేరకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి యడం బాలాజీ పాల్గొన్నారు.

నీళ్లు లేవని పెళ్లిసంబంధాలు రావట్లేదు

◆ సంగుపాలెం ప్రజల ఆవేదన ◆ తాగునీళ్లు ఇవ్వాలని అధికారులకు మొరపెట్టుకుంటున్న ప్రజలు

ప్రజాశక్తి - బాపట్ల

నిరుపయోగంగా తాగునీటి పథకం

పిట్టలవానిపాలెం మండలం సంగుపాలెం గ్రామం త్రాగునీటి కోసం తహతహలాడుతోంది. గ్రామ ప్రజలు త్రాగునీటి సమస్య ఎదుర్కొంటున్నారు. అధికారులు ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. నీటి సమస్య వెంటాడుతున్న తమ గ్రామంలో వివాహ సంబంధాలు కుదుర్చుకునేందుకు సైతం ముందుకు రావడం లేదు. రూ.35లక్షలతో చందోలు నుండి సంగుపాలెం – కోడూరు గ్రామాలకు మంచినీటి పైపులైను వేశారు. ఈ పథకం పనిచేయక పైపులైన్లు నిరుపయోగంగా పడి ఉన్నాయి. గ్రామంలోని చెరువులో నీరు అడుగంటింది. నీరు విడుదల చేసిన సమయంలో చెరువు నింపుకోవాలనే బాధ్యత అధికారులు కనబరచడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. వేసవి కాలం తరుముకొస్తున్న తరుణంలో గ్రామస్తులు త్రాగునీటి కోసం అల్లాడుతున్నారు. మండల, గ్రామ స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు ముందస్తు చర్యలు చేపట్టకపోవడం గ్రామ ప్రజలకు తాగునీటి సమస్య వెంటాడుతూనే ఉంది. ఎండలు ముదుతున్న దృష్ట్యా సంగుపాలెం – కోడూరు గ్రామాల ప్రజలకు త్రాగునీటి సమస్య పరిష్కరించాలని, దాహార్తిని తీర్చాలని అధికారులు, ప్రజాప్రతినిధులను ప్రజలు కోరుతున్నారు.

ప్రశాంత ఎన్నికలకు సహకరించాలి

రెస్టారెంట్లు, హెూటళ్లలో మద్యం సరఫరా చేస్తే కఠిన చర్యలు

ఆముదాలపల్లిలో ప్రజలతో మాట్లాడుతున్న పోలీసులు

ప్రజాశక్తి - పొదిలి

ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలు సహకరించాలని ఎస్ఐ కోటయ్య కోరారు. మండలంలోని ఆముదాలపల్లి గ్రామంలో ప్రజలతో ఆయన శుక్రవారం మాట్లాడారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసుల సూచనలు పాటించాలని అన్నారు. పట్టణంలోని రెస్టారెంట్లు, హెూటల్స్ యజమానులు, ప్రభుత్వ వైన్ షాపుల్లో పనిచేసే సూపర్వైజర్స్‌తో పోలీస్ స్టేషన్‌లో సమావేశం నిర్వహించారు. హెూటల్స్, రెస్టారెంట్ యజమానులు తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. రాత్రి పది గంటలకల్లా రెస్టారెంట్లు, హెూటళ్లను మూసివేయాలన్నారు. మద్యం తాగే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించరాదని చెప్పారు. ఏదైనా శాంతి భద్రతలకు భంగం కలిగించే వ్యక్తులు లేదా వర్గాల వారి సమాచారాన్ని వెంటనే పోలీసులకు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ వైన్ షాప్ నుంచి ఎవరైనా పరిమితికి మించి మద్యం ఇచ్చినట్లయితే అట్టివారిని తాము అరెస్ట్ చేసే సమయంలో సూపర్వైజర్ల పాత్ర ఉందని తెలిస్తే మీపై కూడా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పామూరు : రానున్న ఎన్నికల్లో ఎవరైనా ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని సీఐ ఎం శ్రీరాంనాయక్ హెచ్చరించారు. తన కార్యాలయంలో విలేకరులతో శుక్రవారం మాట్లాడారు. డిసెంబర్ 23నుండి నేటి వరకు 115లీటర్లు మద్యం, 33కేసులు నమోదైనట్లు తెలిపారు. ఇతర రాష్ట్రాల నుండి 13లీటర్లు మద్యం పట్టుకున్నట్లు తెలిపారు. 164మందిపై బైండోవర్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. తిరగలదిన్నె, బోట్లగుండూరు, సిఎస్‌పురం మండలంలోని అంబవరం కొత్తపల్లి ప్రాంతంలో చెక్పోస్టులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రెవెన్యూ, పోలీస్ ఇద్దరు కలిసి డ్యూటీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇతర రాష్ట్రాల నుండి మద్యం ఒక బాటిల్ ఉన్న, మన రాష్ట్రం సంబంధించిన మద్యం బాటిల్ 3కంటే ఎక్కువ ఉన్నా కేసు నమోదు చేయటంతోపాటు వాహనాన్ని సీజ్ చేస్తామని తెలిపారు. ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకొని, ఒక వ్యక్తి కించపరిచినట్టుగా ప్రవర్తించిన కేసు నమోదు చేస్తామని అన్నారు. 144సెక్షన్ అమల్లో ఉందని, నలుగురు కంటి ఎక్కువ ఉండకూడదని సూచించారు. సమస్యాత్మక గ్రామాల్లో తనిఖీలు చేస్తామని అన్నారు. ఏదైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకు రావాలని కోరారు. ఎస్ఐ ఎం సైదుబాబు ఉన్నారు.

మాట్లాడుతున్న సిఐ శ్రీరాంనాయక్, ఎస్ఐ సైదులు

31న చంద్రబాబు ప్రజాగళం బహిరంగ సభ

సమావేశంలో బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఏలూరి

ప్రజాశక్తి - బాపట్ల

టిడిపి అధినేత చంద్రబాబు ఈనెల 31న నిర్వహించనున్న ప్రజాగళం బహిరంగ సభ విజయవంతం చేయాలని టిడిపి బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు కోరారు. నియోజకవర్గ విస్తృత సమావేశం వేగేసిన నరేంద్ర వర్మ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. సమావేశంలో పర్చూరు ఎంఎల్ఎ, బాపట్ల పార్లమెంటు టిడిపి అధ్యక్షులు ఏలూరి సాంబశివరావు మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో టిడిపి విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బాపట్ల పార్లమెంటు పరిధిలోని ఏడు అసెంబ్లీలు, బాపట్ల పార్లమెంట్ స్థానాన్ని కైవసం చేసుకుంటామని అన్నారు. చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు. 18ఏళ్లు దాటిన మహిళలకు నెలకు రూ.15నగదు, ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, యువగళం నిధి నుండి నిరుద్యోగ భృతి, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, తల్లికి వందనం పథకంతో ఇంట్లో ఎంత మంది పిల్లలు చదువుతుంటే అంతమందికీ ఒక్కొక్కరికి రూ.15వేలు వంటి పథకాలు పేదల అభివృద్ధికి దోహదపడతాయని అన్నారు. తొలుత ప్రజాగళం బహిరంగ సభ స్థలాన్ని, చంద్రబాబు బసచేసే ప్రాంతాన్ని, ఏర్పాట్లను పరిశీలించారు.

మాట్లాడుతున్న ఏలూరి సాంబశివరావు

టిడిపిలోకి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్యే కందుల

టిడిపి పథకాలను వివరించాలి

ప్రజాశక్తి - మార్కాపురం

టిడిపి అధికారానికి వస్తే అమలు చేయబోయే పథకాలను ప్రజలకు వివరించాలని టిడిపి కూటమి అభ్యర్థి కందుల నారాయణరెడ్డి అన్నారు. పట్టణంలో జరిగిన సభలో ఆయన మాట్లాడారు. ఆయన సమక్షంలో పట్టణంలోని తూర్పువీధికి చెందిన 50కుటుంబాలు, బోడపాడు గ్రామానికి చెందిన 50కుటుంబాలు, దొడ్డావారి వీధికి చెందిన 100 కుటుంబాలు శుక్రవారం టిడిపిలో చేరారు. వారికి టిడిపి కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. టిడిపి అధినేత చంద్రబాబు ఈనెల 31న రానున్నట్లు తెలిపారు. టిడిపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడారు. టిడిపి కార్యాలయంలో ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పార్టీ కార్యాలయంలో టిడిపి జెండా ఆవిష్కరించారు. స్థానిక గడియార స్థంభం సెంటర్లో 31న చంద్రబాబు ప్రజాగళం సభ జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జ్ కందుల రామిరెడ్డి, టిడిపి పట్టణ నాయకులు పాల్గొన్నారు.

విన్నకోటకు ఉమ్మారెడ్డి అభినందన

ప్రజాశక్తి - బాపట్ల

బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా నాలుగో సారి ఎన్నికైన విన్నకోట సత్య ప్రసాద్‌ను శాసన మండలి చీఫ్ విప్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు శుక్రవారం అభినందించారు. చిన్న వయస్సులోనే ఎజిపిగా చేయటమే గాక బాపట్ల బార్ అసోసియేషన్‌కు నాలుగు సార్లు అధ్యక్షునిగా ఎన్నికైన విన్నకోట సత్య ప్రసాద్ న్యాయవాదుల సమస్యల పట్ల, బార్ అసోసియేషన్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని అంకిత భావంతో మరింత భాద్యతగా పనిచేయాలని కోరారు. న్యాయవాదిగా మరింతగా రాణించాలని కోరారు.

ప్రచారంలో కోన రఘుపతి

రైతాంగాన్ని ఆదుకుంటాం

ప్రజాశక్తి - బాపట్ల

మండలంలో ఆకుకూరలు, కూరగాయల సాగుతో జీవనం సాగించే సన్న, చిన్న కారు రైతుల అభివృద్ధి కృషి చేస్తానని ఎంఎల్ఎ కోన రఘుపతి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలం అసోదివారిపాలెం, మరుప్రోలువారిపాలెం గ్రామాల్లో ఆయన శుక్రవారం ప్రచారం నిర్వహించారు. వైసిపి ప్రచార రథంపై ఆయన ప్రజలతో మాట్లాడారు. ఆయా గ్రామాల వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏలూరి సమక్షంలో టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - చినగంజాం

ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు సమక్షంలో చిన్నగంజాం చెందిన నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మాచవరపు రామాంజనేయులు టిడిపిలో చేరారు. ఆయనతోపాటు మరో 15కుటుంబాలు చేరారు. వారికి ఎంఎల్ఎ ఏలూరి టిడిపి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా వాళ్లు మాట్లాడుతూ చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలకు ఆకర్షితులై చేరినట్లు పేర్కొన్నారు. నాయి బ్రాహ్మణ నాయకులు మాచవరపు కృష్ణ, సంఘం ఉపాధ్యక్షులు మాచవరపు బాలసుబ్రమణ్యం, మాచవరపు శ్రీనివాసులు, మాచవరపు మల్లికార్జున, మాచవరపు లక్ష్మయ్య, మాచవరపు వెంకటరత్నం, కొండపాటూరి మాధురి, మార్కాపురం నాగేశ్వరి, సేవా సంఘం అధ్యక్షులు కొండపాటూరి వెంకటేష్ టిడిపిలో చేరారు.

శింగరాయకొండలో దాహం కేకలు

- రామతీర్థం నుంచి తగ్గిన నీటి సరఫరా
- మన్నేరులో ఎండిన బావి
- ఎన్నికల హడావుడిలో అధికారులు
- ప్రజలకు తప్పని ఇక్కట్లు

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ గ్రామ పంచాయతీలో తాగునీటి కష్టాలు మొదలయ్యాయి.వేసవికాలం ప్రారంభంలోనే తాగునీటి కష్టాలు మొదలైతే ఇక తర్వాత పరిస్థితులు ఏమిటని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జలజీవన మిషన్ పేరుతో మంచిగా ఉన్న రోడ్ల సైతం పగల కొట్టి పైపులైన్ నిర్మాణాలు చేపట్టారు. తాగునీరు కుళాయిలు ఏర్పాటు చేసి వాటి ద్వారా నీటిని సరఫరా చేయటంలో విఫలయ్యారు. టిడదిపి ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి సాగర్ నీరు రామతీర్థం ద్వారా శింగరాయకొండకు సరఫరా అయ్యేలా చూశారు. దీంతో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తలేదు. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత తాగునీటి సమస్యపై సమావేశాలు, సమీక్షలు లేవు. అడిగే నాథుడే లేకపోవడంతో నీటి సరఫరా తగ్గింది. రామతీర్థం నుంచి ప్రతిరోజు రాత్రి 9 గంటల నుంచి ఉదయం 8 గంటల వరకు దాదాపు 13 లక్షల లీటర్ల నీరు శింగరాయకొండకు వచ్చేది. పుష్కలంగా నీరు రావడంతో మంచినీటి సమస్య ఉండదని ప్రజలు సంబరపడ్డారు. గత ఏడాది కాలంగా రామతీర్థం నీటి సరఫరా తగ్గుతూ వచ్చింది. ఎక్కడపడితే అక్కడ పైపులు పగలగొట్టి రామతీర్థం నీరు పక్కదారి పడుతుంది. ప్రస్తుతం లక్ష లీటర్లు మీరు మాత్రమే సరఫరా అవుతోంది. ఆ నీరు పూర్తిస్థాయిలో సరిపడక ప్రజల తాగునీటి కోసం బెంబేలెత్తాల్సిన పరిస్థితి ఏర్పడింది. రామతీర్థం నీరు పూర్తిస్థాయిలో వస్తున్న సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురవలేదు. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత నీరు తగ్గుతూ రావడంతో ఇప్పుడు నీటి

రామతీర్థం నీటి సంపు ఇదే

ఎండిన మన్నేరులోని బావి

కష్టాలు ఎక్కువయ్యాయి. గ్రామపంచాయతీ అధికారులు రామతీర్థం నీరుతో పాటు శానంపూడి వద్ద ఉన్న మన్నేరు నుంచి కూడా మంచినీరు వచ్చే విధంగా చర్యలు చేపట్టారు. వస్తే రామతీర్థం లేకపోతే మన్నేరు నుంచి మంచినీటికి ఇబ్బంది లేకుండా చేశారు. రామతీర్థం నీరు రావడం లేదని ఉన్నత స్థాయి అధికారులకు అనేక సార్లు ఫిర్యాదులు చేసిన పట్టించుకునే నాధుడే కరువయ్యారు.గత్యంతరం లేక మన్నేరు నుంచి నీటిని సరఫరా చేస్తూ నెట్టుకొచ్చారు. ఈ నెల నుంచి నీటి కష్టాలు తీవ్రతమయ్యాయి. రామతీర్థం నీరు లక్ష లీటర్లు పూర్తిస్థాయిలో చాలని పరిస్థితి కనిపిస్తుంది. ఈ నీరు శింగరాయకొండ, పాత శింగరాయకొండ సోమరాజు పల్లి కనుమళ్ల, మూలగుంటపాడు గ్రామాలకు సరఫరా చేయాల్సి ఉంది. శింగరాయకొండ గ్రామపంచాయతీకి నీరు వచ్చేసరికి రోజులు పట్టే పరిస్థితి ఏర్పడింది. దీంతో అధికారులు రామతీర్థం నీటిపై చేతులెత్తేశారు రామతీర్థం నీరు పూర్తిస్థాయిలో రావటం లేదని ప్రత్యామయా మార్గాలు చూసుకోవాలని హెచ్చరించారు. మన్నేరు బావి నుంచి నీటి సరఫరా ప్రారంభించారు. ఈ క్రమంలో మన్నేరులోని బావిలో నీరు అడుగంటి పోయాయి. నీరు అడుగంటి పోవడంతో మోటార్లకు సైతం అందడం లేదు. ఫలితంగా మోటారు కాలిపోతున్నాయి. ఇప్పటికే మోటారు కాలిపోవడంతో నీరు సరఫరా అయ్యే పరిస్థితి కనిపించడంలేదు. శింగరాయకొండ గ్రామపంచాయతీకి రామతీర్థం నీరు సరఫరా కావడం లేదు. మన్నేరులోని బావిలో నీరు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తాగునీటి సమస్యపై సమీక్ష చేయాల్సిన అధికార యంత్రాంగం ఎన్నికల సీజన్ కావడంతో ఆ పనుల్లో నిమగ్నమయ్యారు. తాగునీటి కోసం ప్రజలు అల్లాడుతున్నారు. రాష్ట్ర మున్సిపల్ పట్టణాభివద్ధి శాఖ మంత్రి వైసిపి కొండపి నియోజక వర్గ అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ శింగరాయకొండలో నివాసం ఉన్నప్పటికీ ఇక్కడ ఉన్న ప్రజాప్రతినిధులు, నాయకులు తాగునీటి సమస్య ఆయన దష్టికి తీసుకుపోయే పరిస్థితి కనిపించడంలేదు. నాయకులంతా తన సొంత ప్రయోజనాలపై దష్టి పెట్టారే తప్ప ప్రజల తాగునీటి కష్టాల గురించి పట్టించుకోవడం లేదు.

మోటార్లు కాలిపోయి నెలలైనా....

శింగరాయకొండ పంచాయతీ తాగునీటి ఎద్దడి నెలకొంది. వేసవి సీజన్ ప్రారంభం కావడంతో ఎండలు మార్చిలోనే విపరీతంగా పెరిగాయి. భూగర్భ జలాలు సైతం అడుగంటి పోయాయి. గ్రామపంచాయతీ పరిధిలోని మన్నేరులోని బావి వద్ద నీటి పంపింగ్ కోసం 4 పెద్ద మోటర్లు ఉన్నాయి. అందులో మూడు మోటర్లు ఐదు నెలల క్రితమే మరమ్మతులకు గురయ్యాయి. వాటిని మరమ్మతులు కోసం ఇచ్చారు. అనంతరం వాటి గురించి మరిచిపోయారు. మూడు రోజుల క్రితం నీరు లేక బావి ఎండిపోయింది. మెకానిక్‌లకు డబ్బులు ఇవ్వని కారణంగా మోటార్లకు మరమ్మతులు చేపట్టలేదని తెలిసింది. మోటార్ల మరమ్మతుల పేరుతో కొందరు డబ్బులు నొక్కే ప్రయత్నం చేసినట్లు తెలిసింది.

మన్నేరులో బోర్లు వేస్తేనే నీరు

మన్నేరు నదిలో బోర్లు వేస్తే తప్ప తాగునీరు అందే పరిస్థితి కనిపించడం లేదు. రామతీర్థం జలాశయం నుంచే నీరు సరఫరా కావడం లేదు. ఈ నేపథ్యంలో ప్రత్యామ్నాయంగా మన్నేరులో బోర్లు వేసి నీరు సరఫరా చేస్తే తాగునీటి సమస్య తీరే అవకాశాలు కనిపించడం లేదు.అధికార యంత్రాంగం అలా చేసే పరిస్థితులు కనిపించడం లేదు. అధికారులకు ఎన్నికల వ్యవహారం తప్ప మరోకటి పట్టడం లేదు. మన్నేరులో రెండు బోర్లు వేసి నీరు సరఫరా చేస్తే ప్రజలకు తాగునీటి ఇక్కట్లు తీరుతాయి.

అధికారులతో మాట్లాడతా : ఎమ్మెల్యే డాక్టర్ స్వామి

శింగరాయకొండలో నెలకొన్న మంచినీటి సమస్య గురించి జిల్లా అధికారులతో మాట్లాడతానని కొండపి ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. రామతీర్థం నుంచి త్వరలో ఎక్కువ స్థాయిలో నీరు వచ్చే అవకాశాలు ఉన్నట్లు తెలిపారు. ప్రజలు ఇబ్బందులను అధికార యంత్రాంగం దష్టికి తీసుకువెళ్లి తాగునీటికి ఇబ్బందులు లేకుండా చూస్తానని ఆయన తెలిపారు.

అధికారులు తాగునీటిపై దష్టి సారించాలి : సిపిఎం

అధికారులు కేవలం ఎన్నికల పనిలోనే కాకుండా, తాగునీటి సమస్యలపై దృష్టి సారించాలని సిపిఎం నాయకుడు టంగుటూరు రాము కోరారు. ఎండలు అధికంగా ఉండడంతో తాగునీటి సమస్య తీవ్ర రూపం దాల్చినట్లు తెలతిపారు. ఈ నేపథ్యంలో అధికారులు స్పందించి తాగునీటి సమస్యను పరిష్కరించాలని ఆయన కోరారు.

గ్రామాల్లో ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి-శింగరాయకొండ

మేనిఫెస్టోలో పేర్కొన్నా అన్ని అంశాలను పూర్తి చేసిన తర్వాతే ఓటు అడుగుతానని చెప్పిన జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వానికి ఇప్పుడు ఓటు అడిగే అర్హత లేదని టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య విమర్శించారు. మండల పరిధిలోని కలికవాయి, శింగరాయకొండ, సోమరాజు పల్లి, కనుమళ్ల, శానంపూడి, పాత శింగరాయకొండ గ్రామాల్లో ఆత్మీయ సదస్సులు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా దామచర్ల సత్య మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అబద్దాలు చెప్పుకుంటూ పబ్బం గడుపుకుంటున్నారని ఎద్దేవా చేశారు. నాడు ప్రజా సంకల్ప యాత్రలో తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే దశలవారీగా మద్యనిషేదాన్ని అమలు చేస్తామని చేస్తానని హామీ ఇచ్చి మాట తప్పారని తెలిపారు. ప్రతి నియోజక వర్గానికి ఒక వద్ధాశ్రమం, ఒక కోల్డ్ స్టోరేజ్, ప్రతి గ్రామంలో జలకళ బోర్లు అంటూ అమలు కాని హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టారన్నారు. జగన్ నైజం మాట తప్పడం మడమ తిప్పడం తప్ప మరోకటి కాదన్నారు. జగన్ అధికారంలోకి వస్తే

మాట్లాడుతున్న దామచర్ల సత్య

పరిశ్రమలు వస్తాయి ఉద్యోగాలు వస్తాయని ఆశపడ్డ యువతకు నిరాశే మిగిలిందన్నారు. చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజల్లోకి పూర్తిగా వెళ్లినట్లు తెలిపారు. ముందుగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పార్టీ జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు వేల్పుల సింగయ్య, ప్రధాన కార్యదర్శి చీమకుర్తి కష్ణ, నాయకులు కూనపురెడ్డి వెంకట సుబ్బారావు, సన్నెబోయిన శ్రీనివాసులు నాయుడు, చిగురుపాటి శేషగిరి, సందానీ భాష, మించల బ్రహ్మయ్య, సుదర్శి చంటి, మందలపు గాంధీ చౌదరి, ఇమ్మడిశెట్టి రామారావు, శీలం సుబ్రహ్మణ్యం నక్కా బ్రహ్మేశ్వరరావు, వేల్పుల వెంకటరావు, గనిపనేని రవి, బైరపునేని మోహన్ రావు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్మిక హక్కుల కోసం బిజెపిని ఓడించండి

ప్రజాశక్తి-వెలిగండ్ల

కార్మికుల కనీస వేతనాలను ప్రశ్నార్థకంగా మార్చి వేస్తున్న నూతన వేతన బిల్లును తిప్పి కొట్టాలని జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకుడు వి.మాలకొండారెడ్డి తెలిపారు. స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో కె.లక్ష్మి అధ్యక్షతన ఓపెన్ స్టడీ సర్కిల్ శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాలకొండారెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఎన్నికల బాండ్ల రూపకంలో 2019లో అనేక బడా కార్పొరేటు కంపెనీల వద్ద దాదాపు రూ. 8251,80 కోట్ల రూపాయలు తీసుకున్నట్లు తెలిపారు. ప్రభుత్వ యంత్రాంగాన్ని ఉపయోగించుకొని అధికారంలోకి వచ్చారన్నారు. మళ్లీ 2024 ఎన్నికల దష్టిలో పెట్టుకొని ఇడి, ఐటి, సిబిఐ సంస్థలను ఉపయోగించుకొని అక్రమ దాడులు చేయించి రాష్ట్రాల ముఖ్య మంత్రులను అరెస్టు చేయించి భయభ్రాంతులకు గురిచేస్తున్నట్లు తెలిపారు. తర్వలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో లౌకిక సార్వభౌమాధికారిక సామ్యవాద ప్రభుత్వానికి సహకరించాలన్నారు. ఇప్పటికే కేవలం 300 లోపు మంది వద్ద దాదాపు రూ.80 లక్షల కోట్లు పైగా సంపద పోగు పడిందని, హోరం రెస్ట్ లిస్టు రిపోర్ట్‌తో ఎల్లాడైందని, సంపన్నులో ఏడాదికి ఏడాది వేల కోట్లు పోగేసుకుంటున్నారని వారిలో అగ్రభాగాన భారత్ గత ఏడాది 2023లో కొత్తగా 94 మంది కుబేర్లు జతకావడంతో మొత్తం ఈసంఖ్య 251 చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల కన్వీనర్ రాయల మాలకొండయ్య, రాయల రమాదేవి, బుర్రా రత్తమ్మ, కొటికల వరలక్ష్మి, భోగం చెన్నమ్మ, బి.వెంకటరమణ, కుమారి, జయమ్మ, బొప్పరాజు నాగమ్మ, బి.అన్నపూర్ణ, వెంకటేశ్వర్లు, బాలు, నర్సారెడ్డి, నాగయ్య పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాలకొండారెడ్డి

మల్లవరం డ్యాం పైలాన్‌ను పరిశీలిస్తున్న విద్యార్థులు

విహారయాత్రలో విద్యార్థులు

ప్రజాశక్తి-చీమకుర్తి

చీమకుర్తి మండలం పాటిమీదపాలెం ప్రాథమిక పాఠశాల విద్యార్థులు విజ్ఞానయాత్రలో భాగంగా సింగరకొండ, గుండ్లకమ్మ డ్యాంను సందర్శించారు.విజ్ఞానయాత్రకు విద్యా కమిటీ మాజీ చైర్మన్ మేళం వెంకటసుబ్బయ్య సహకారం అందించారు. విజ్ఞాన యాత్రలో భాగంగా విద్యార్థులు సింగరకొండ లోని శ్రీప్రసన్నాంజనేయస్వామి దేవాలయం, భావనారుషి చెరువు, నరసింహస్వామి ఆలయాలను సందర్శించారు. అనంతరం మద్దిపాడు మండల పరిధిలోని గుండ్లకమ్మ డ్యామ్‌ను సందర్శిం చారు. ఈ సందర్భంగా డ్యాం నిర్మాణ విశేషాలను అక్కడ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయాన్ని సందర్శించారు. డ్యాంలోని మత్స్యసంపద ,నీటిమట్టం, బోటు షికారుల గురించి అడిగి తెలు సుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎస్‌కె.శిలార్, ఉపాధ్యాయులు సంజీవి, వాకా కవిత,బి. అంజమ్మ,సిహెచ్. అరుణ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

టిడిపి కార్యకర్తల సమావేశం

సిఎస్.పురం : మండల పరిధిలోని డిజి.పేట గ్రామంలో టిడిపి కార్యకర్తలతో శుక్రవారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా టిడిపి కనిగిరి నియోజక వర్గ ఇన్‌ఛార్జి ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ పార్టీ కార్యకర్తల్లో విభేదాలు ఉన్నట్లు తన దష్టికి వచ్చినట్లు తెలిపారు. చిన్న చిన్న విభేదాలను సర్దుబాటు చేసుకొని పార్టీ గెలుపు కోసం కృషి చేయాలన్నారు. కార్యకర్తల వెన్నంటి ఉండి వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గోదాసు జయరాములు, పావలి తిరుపతయ్య, తులబందుల చిన్నగురవయ్య, వెంకట కొండయ్య, పావలి తిరుపతయ్య, మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు, నాగిశెట్టి చిన్న మాలకొండయ్య తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే విజయ్‌కుమార్

సుబ్బమ్మకు నివాళి

ప్రజాశక్తి-మద్దిపాడు

మద్దిపాడు ఎఎంసి మాజీ చైర్మన్ మండవ రంగారావుకు మాతృ వియోగం కలిగింది. ఆయన తల్లి సుబ్బమ్మ (93) గురువారం రాత్రి వయోభారంతో మృతిచెందారు. టిడిపి సంతనూతలపాడు నియోజక వర్గ ఇన్‌ఛార్జి బిఎన్. విజయ్‌కుమార్ సుబ్బమ్మ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడుజయంతి బాబు, గోపి, ప్రభాకర్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలకు ఆద్యుడు ఎన్‌టిఆర్

టిడిపి ఆవిర్భావ సభలో నేతలు

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

దేశంలో వినూత్నంగా సంక్షేమం, అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టి నూతన పాలనకు శ్రీకారం చుట్టిన ఆద్యుడు ఎన్‌టిఆర్ అని టిడిపి బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు అన్నారు. టీడీపీ 42వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు స్థానిక టిడిపి కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. పేదలకు కూడు, గూడు, గుడ్డ నినాదంతో ప్రజలకు విశేష సేవలు అందించారని అన్నారు. ప్రజలకు ప్రభుత్వ పథకాలు చేరువ చేసి పేదల దేవుడిగా నిలిచారని అన్నారు. ప్రజల కష్టాలు చూసి, పేదల సంక్షేమం కోసమే టిడిపిని స్థాపించారని అన్నారు. పేదలకు రూ.2కే కిలో బియ్యం ఇచ్చారని గుర్తు చేశారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో చంద్రబాబు ప్రజలకు విశేష సేవలు అందించారని అన్నారు. సంపద సృష్టించి పేదలకు పంచడమే ధ్యేయంగా టిడిపి పనిచేస్తుందని అన్నారు. నదులు అనుసంధానం చేయాలని టిడిపి ప్రభుత్వం పని చేసిందని అన్నారు. ఆడబిడ్డల సంక్షేమం కోసం టిడిపి మహిళా శక్తి పథకాలను ప్రవేశ పెట్టనుందని అన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు తాటి నాగేశ్వరరావు, పార్లమెంట్ ఉపాధ్యక్షులు తొండేపు ఆదినారాయణ, నాయకులు ఎస్‌కె రజాక్, కామినేని జనార్దన్, షేక్ ఫారుక్, ముద్దన హనుమంతరావు, శివరాత్రి శ్రీనివాసరావు, పోలూరి సింగయ్య, నాగార్జున, పెంట్యల శరత్, శ్రీనివాసరావు, చిరంజీవి పాల్గొన్నారు.

రేపల్లె : పేద బడుగు బలహీన వర్గాలకు కొండంత అండగా టిడిపి జెండా ఉంటుందని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎంఎల్ఎ అనగాని సత్యప్రసాద్ అన్నారు. టిడిపి 42వ ఆవిర్భావ దినోత్సవం సంద ర్భంగా జెండా ఎగురవేశారు. ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మోపిదేవి శివకృష్ణ, కొమ రోలు మధు, తంగేళ్లమూడి సుబ్బారావు, కొడాలి యుగం ధర్, ఆనంద్, సాంబశివరావు టిడిపిలో చేరారు. వీరికి ఎంఎల్ఎ పుసుపు కండవాలు కప్పి ఆహ్వానించారు. ప్రజలకు గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎంఎల్ఎ ముమ్మనేని వెంకటసుబ్బయ్య, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు, పంతాని మురళీధర రావు, జివి నాగేశ్వర రావు, వేములపల్లి సుబ్బారావు, వెనిగళ్ళ సుబ్రమణ్యం, బొర్రా సూర్యరాజా, యరగళ్ల ధర్మ తేజ పాల్గొన్నారు.

బాపట్ల : పేదవాడి ఆకలిని తీర్చేందుకు రూ.2లకే కిలో బియ్యం ప్రవేశపెట్టిన ఘనత ఎన్‌టిఆర్‌కే దక్కుతుందని

టిడిపి ఆవిర్భావం సందర్భంగా కేక్‌కట్ చేస్తున్న ఏలూరి

టిడిపి కూటమి ఎంఎల్ఎ అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. టిడిపి 42వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శు క్రవారం ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. టిడిపి కోసం పని చేసి ప్రత్యర్థుల భౌతిక దాడుల్లో అశువులు బాసిన కార్యకర్తలకు శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో తాత జయప్రకాష్ నారాయణ, ముప్పిరి రాజశేఖర్ బాబు, తోట నారాయణ, ఇనగంటి గాంధీ, ఏపూరి భూపతిరావు, గొలపల శీను, భీమా లీలాకృష్ణ పాల్గొన్నారు.

యద్దనపూడి : స్థానిక టిడిపి కార్యాలయం నందు ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఎన్నికల నిబంధనలు అమలులో ఉన్నందున సాధారణంగా నిర్వహించారు. ఎన్‌టిఆర్ చిత్ర పటానికి పూల మాల వేసి ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు నివాళి అర్పించారు. టిడిపి జెండా ఎగుర వేసి మాట్లాడారు. ఎన్టీఆర్ టిడిపిని స్థాపించి తెలుగు ప్రజల్లో రాజకీయ చైతన్యం కల్పించారని అన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు రావిపాటి సీతయ్య, కె నాగేశ్వరరావు, తారక, వింజనంపాడు మాజీ సర్పంచ్ సుబ్బారామయ్య పాల్గొన్నారు.

పర్చూరు : టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు స్థానిక టిడిపి కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. టిడిపి మండల నాయకులు ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అంతనం పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరించారు.

భట్టిప్రోలు : టిడిపి 42వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సభలో ఎన్టీఆర్ చిత్రపటానికి మాజీ మంత్రి నక్కా ఆనందబాబు, రేపల్లె మాజీ ఎంఎల్ఎ ముమ్మినేని వెంకటసుబ్బయ్య పూలమాల వేసి నివాళి అర్పించారు. పేద, బడుగు, బలహీన వర్గాల కోసం టిడిపిని ఆనాడు ఎన్టీఆర్ స్థాపించారని అన్నారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయి బాబా, వాకా శేషుబాబు, కనపర్తి సుందర్రావు, ఎడ్ల జయశీలరావు, బట్టు మల్లికార్జునరావు, మాచర్ల నాగరాజు, అనగాని ఏడుకొండలు, దీపాల ప్రసాదు, వామనపల్లి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ఎన్‌టిఆర్‌కు నివాళి అర్పిస్తున్న ఎంఎల్ఎ సత్యప్రసాద్

ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఆనందబాబు

రాజకీయ కుట్రలో భాగమే..: నరేంద్రవర్మ

ప్రజాశక్తి - బాపట్ల

మాట్లాడుతున్న నరేంద్ర వర్మ

ఎవరెన్ని కుట్రలు చేసినా రానున్న ఎన్నిక ల్లో టిడిపి గెలుపును ఆపలేరని టీడీపీ కూట మి ఎంఎల్ఎ అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. కంటైనర్‌లో రూ.56లక్షలు పోలీసు లు స్వాధీనం చేసుకున్న నగదుకు సంబంధించి వివరణ ఇచ్చారు. రాయల్ మెరైన్ ఫ్యాక్టరీలో ఉద్యోగుల జీతాల కోసం తెచ్చిన రూ.56లక్షలు ప్రభుత్వ అధికారులు సీజ్ చెయడం రాజకీయ కుట్రలో భాగమేనని అన్నారు. గుంటూరు స్టేట్ బ్యాంక్ శాఖ నుండి రూ.60లక్షలు తమ కంపెనీ ఫైనాన్స్ మేనేజర్ తీసుకొచ్చి నిజాపట్నంలో రూ.4లక్షలు ఎపెక్స్ అనే కంపెనీకి పేమెంట్ చేసి మిగతా రూ.56లక్షలు అక్కడి నుండి వేరొక కంటైనర్ ద్వారా ఫ్యాక్టరీ కి పంపించామని అన్నారు. ఎన్నికల నియమావళికి సంబంధించి అధికారుల తనిఖీల్లో భాగంగా ఈ డబ్బు సీజ్ చేశారని తెలిపారు. దీనికి సంబంధించి అన్ని లెక్కలు పక్కా గా ఉన్నాయని అన్నారు. ఈ అంశాన్ని వైసీపీ ఇష్టం వచ్చిన ట్లు రాజకీయంగా ప్రచారం చేయడాన్ని తప్పు పట్టారు. తాను రాజకీయనేత కంటే ముందు బాధ్యత గల వ్యాపార, పారిశ్రామిక వేత్తనని గుర్తు చేశారు. కుల, మత రహితంగా వేలాది కుటుంబాలకు జీవనోపాధిని కల్పిస్తున్నానని అన్నా రు. ఏడాదికి రూ.పది కోట్లు ఆదాయ పన్నుశాఖకు చెల్లిస్తు న్నానని అన్నారు. తన ఉద్యోగుల పొట్ట కొట్టి, వాళ్లను రోడ్డు పాలు చేస్తానంటే చూస్తూ ఊరుకునేది లేదని అన్నారు.

కుప్పకూలి వ్యక్తి మృతి

ప్రజాశక్తి - అద్దంకి

మృతి చెందిన పాలపర్తి ఏసోబు

ద్విచక్ర వాహనం నడుపుతూ ఒక్కసారిగా కుప్పకూలి వ్యక్తి అక్కడ కక్కడే మృత్యువాత పడిన ఘటన శు క్రవారం చోటుచేసు కుంది. ధేనువకొండ (బలరామకృష్ణ పురం) గ్రామానికి చెందిన పాలపర్తి ఏసోబు (45) ప్రైవేటు విద్యు త్తు ఎలక్ట్రికల్ పనులు చేస్తూ జీవనం కొనసాగిస్తు న్నాడు. ఈ క్రమంలో దేనుగుకొండ గ్రామానికి వెళ్తున్న సమయంలో వేములపాలెం గ్రామం దగ్గర ద్విచక్ర వాహనంపై నుండి ఒక్కసారిగా కుప్ప కూలాడు. స్థానికులు వెంటనే మంచినీరు ఇచ్చి సపర్యలు చేసినప్పటికీ ఫలితం దక్కలేదు. స్థానికులు వెంటనే మృతుని బంధువులకు సమాచారం అందించారు. మృతుని భార్య అనారోగ్యంతో ఏడు నెలల క్రిందట మృతి చెందింది. మృతునికి కుమారుడు ఉన్నారు.

ఆటోను ఢీ కొట్టిన ట్రాక్టర్

- ఒకరు మృతి - మరో ఇద్దరికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - శింగరాయకొండ

మృతి చెందిన మహిళ కె పద్మ (45)

మండలంలోని ఊళ్ల పాలెం రోడ్డులో శుక్రవారం రాత్రి ట్రాక్టర్ ఆటోను ఢీ కొట్టిన సంఘటనలో ఒక మహిళ మృతి చెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలైన సంఘటన జరిగింది. బింగినపల్లి పంచాయతీలోని పెద్దనాబోయిన వారిపాలెం చెందిన కె పద్మ (45), పి రమాదేవి, శ్రీహర్ష అనే బాలుడు పెనుకంచిప్రోలులోని తిరుపతమ్మ దేవస్థానానికి వెళ్లి తిరిగి బింగినపల్లికి ఆటోలో వెళుతున్నారు. ఆటో ఊళ్లపాలెం వైపు వెళుతుండగా ఒడ్డులోడుతో వస్తున్న ట్రాక్టర్ ఆటోను ఢీ కొట్టింది. ప్రమాదంలో కె పద్మ అనే మహిళ ఆసుపత్రికి వెళుతూ మార్గమధ్యంలో మృతి చెందారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలు కావడంతో 108 వాహనంలో ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. ఎస్ఐ టి శ్రీరామ్ ఘటన స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జాఫర్ బదిలీ నిలిపేయాలని కార్మికుల ధర్నా

ప్రజాశక్తి - పొదిలి

ఆర్టీసీ డిపోలో జాఫర్ జిలానీ అక్రమ బదిలీ నిలుపుదల చేసి, సమస్యలకు కారణమైన సూపరింటెండెంట్ జి ధనమ్మను బదిలీ చేయాలని కోరుతూ ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులు గ్యారేజీ గేట్ వద్ద శుక్రవారం ధర్నా చేశారు. డిపోలో అధికారులు, సూపర్వైజర్లు, ఉద్యోగుల సమస్యలను పట్టించుకోనందుకు నిరసనగా ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో రెండో రోజు గేట్ మీటింగ్ ఎ దివాకర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఇయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండలరావు మాట్లా డారు. డిపోలో నెలకొన్న సమస్యలను త్వరగతిన పరిష్క రించాలని కోరారు. డిపో అసిస్టెంట్ సెక్రటరీ ఎస్‌కె భాష ఉద్యోగులకు డ్యూటీ చార్ట్ త్వరగా వేయాలని, కార్మికుల వార్షిక ఇంక్రిమెంట్లను యూనియన్లకు అతీతంగా సకాలంలో కలపాలని, ఓడిలను సీనియార్టీ ప్రాతిపదికనా నియమించాలని అన్నారు. అదనపు సిబ్బంది పేరుతో ఇతర డిపోల్లో పనిచేస్తున్న కార్మికులను మూత డిపోలకు రప్పించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. డిపోలో ఎన్‌ఆర్ కట్టలను దొంగలించిన దొంగలను త్వరగా పట్టుకొని చర్యలు తీసుకోవాలన్నారు. డిపో అధ్యక్షులు

పొదిలి డిపో గేట్ వద్ద ధర్నా చేస్తున్న కార్మికులు

ఎండిఎ బాజీ మాట్లాడుతూ గ్యారేజ్‌లో మంచినీటి వసతి, యూనియన్లకు అతీతంగా లీవ్ పొజిషన్ కల్పించాలని కోరారు. ఉద్యోగులు, కార్మికులపై అధికారుల కక్ష సాధింపు చర్యలను మానుకోవాలని అన్నారు. డిపో కార్యదర్శి పి ఓబులేసు మాట్లాడుతూ డిఎం కార్యాలయం, గ్యారేజ్ నందు బాత్రూంలకు మరమ్మతులు చేయించాలన్నారు. గ్యారేజ్‌లో యూనియన్లకు అతీతంగా బస్సులు కేటాయింపు చేయాలని, ఏడీసీలను షెడ్యూల్ ప్రకారం విధులు నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళా ఉద్యోగులు, డ్రైవర్లు, గ్యారేజీ సిబ్బంది పాల్గొన్నారు.

ఇంకొల్లులో క్రీస్తు వేషధారులో సిలువను మోస్తున్న వ్యక్తి

ఘనంగా గుడ్‌ఫ్రైడే వేడుకలు

ప్రజాశక్తి - ఇంకొల్లు

గుడ్ ఫ్రైడేను స్థానిక చింతలపాలెం పోయే రోడ్లో స్పిన్నింగ్ మిలు సమీపంలో ఉన్న హెూసన్న మందిరం పాస్టర్ రాజు ఆధ్వర్యంలో భక్తులు గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్రీస్తు శేషాదరణతో పాటు శిలువను మోస్తూ గ్రామ ప్రధాన వీధుల్లో సంచరించారు. క్రీస్తుతో పాటు పలు వేష దరణలో అలంకరించారు.

యద్దనపూడి : మండలంలోని అన్ని చర్చిల్లో గుడ్‌ఫ్రైడే సందర్భంగా క్రైస్తవులు శుక్రవారం ప్రార్థనలు చేశారు. మండలంలోని అనంతవరం గ్రామ చర్చిలో పాస్టర్ శాంతి కుమార్ బైబిల్ వాక్యాలు బోధిస్తూ ఏసు క్రీస్తు ప్రపంచానికి శాంతితో పాటు పొరుగు వారికి సహాయం చేసే గుణాన్ని నేర్పించారని అన్నారు.

అక్రమ మద్యం స్వాధీనం చేసుకున్న పోలీసులు

మద్యం పట్టివేత

ప్రజాశక్తి - పొదిలి

పట్టణంలోని ఒంగోలు రోడ్డులో మర్రిపూడి అడ్డరోడ్డు వద్ద అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని పట్టుకుని, నిందితుడిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ కోటయ్య తెలిపారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం గుండ్లసముద్రం గ్రామానికి ఏలూరి నాగేశ్వరరావు అనేవ్యక్తి 47మద్యం క్వార్టర్ బాటిళ్లను తీసుకుని వెళ్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

విగ్రహ శిలాఫలకంపై మంత్రి నాగార్జున పేరు యధావిధి

నిబంధనలు వైసీపీకి వర్తించవా?

ప్రజాశక్తి - వేమూరు

ఎన్నికల నిబంధనలు అమలులోకి వచ్చి పది రోజులు గడిచినప్పటికీ పంచాయతీ అధికారులు అధికార వైసిపికి చెందిన జెండా దిమ్మెలను, మంత్రుల పేర్లను తొలగించలేదు. వైసిపి అభ్యర్థి వరికూటి అశోక్ బాబు కూచిపూడి వైసిపి కార్యాలయం సమీపంలోనే ఏర్పాటు చేసిన వైసిపి జెండా దిమ్మెకు వైసీపీ మూడు రంగులతో ప్రజలను ఆకర్షించే విధంగా ఉంది. దీనికి సమీపంలో గ్రామానికి చెందిన వైసిపి నాయకులు రామ్మోహన్రావు విగ్రహ దిమ్మెకు ఏర్పాటు చేసిన శిలాఫలకాలు, వైసిపి మంత్రుల పేర్లు కూడా యధావిధిగానే కనిపిస్తున్నాయి. సంబంధిత అధికారులు పంచాయతీ సిబ్బంది వీటిని తొలగించాల్సి ఉండగా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ప్రజలు ఎన్నికల నిబంధనలు వైసిపికి వర్తించవాని ప్రశ్నిస్తున్నారు. మూడు రంగుల దిమ్మెకు, శిలాఫలకంపై అధికార వైసిపికి చెందిన మంత్రుల పేర్లపై పేపర్లు గాని, కవర్లు గాని అంటించాల్సి ఉండగా అలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. కూచిపూడి ప్రధాన రహదారి ప్రక్కన, వైసిపీ కార్యాలయం సమీపంలో ఉన్న దిమ్మె శిలాఫలకం యధావిధిగా ఉండటం పట్ల ప్రజలు అనుమానాలను వ్యక్తపరుస్తున్నారు. సంబంధిత ఉన్నతాధికారులు చొరవ చూపి తగిన చర్యలు తీసుకోవాలని కోరుచున్నారు.

ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి-సంతనూతలపాడు

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయ ఆవరణలో శుక్రవారం పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి కూటమి ఉమ్మడి అభ్యర్థి బిఎన్ విజయ్ కుమార్ పాల్గొని జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు, గ్రామ పార్టీ అధ్యక్షులు బొడ్డు శంకర్, మాజీ సర్పంచులు రంపతోటి అంకారావు, మన్నం రంగనాయకమ్మ, మాజీ జడ్పిటిసిలు తన్నీరు శ్రీనివాసరావు, వివరం గోవిందయ్య, మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు నార్నె మాధవిలత, తెలుగు యువత అధ్యక్షులు ముప్పరాజు శ్రీనివాసరావు, బాపట్ల పార్లమెంట్ టిఎన్‌టియుసి ఆర్గనైజింగ్ సెక్రటరీ పావులూరి నారాయణస్వామి చౌదరి, బాపట్ల పార్లమెంట్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రావులపల్లి సురేష్‌బాబు, మండల టీడీపీ మాజీ అధ్యక్షులు చెరుకూరి శ్రీనివాసరావు, మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి మార్పుడి జనార్ధన్ నాయకులు చిట్టెంశెట్టి శ్రీనివాసరావు, సాదినేని

అర్ధవీడు మండలంలో జెండా ఎగరేస్తున్న టిడిపి శ్రేణులు

సంతనూతలపాడులో జెండా ఎగురవేస్తున్న మాజీ ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్

శ్రీరామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

యర్రగొండపాలెం: తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవం శుక్రవారం యర్రగొండపాలెంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. టీడీపీ సీని యర్ నేత డాక్టర్ మన్నె రవీంద్ర పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో డాక్టర్ మన్నె రవీంద్ర మాట్లాడుతూ 42 సంవత్సరాల చరిత్ర గల తెలుగు దేశం పార్టీని రాబోయే ఎన్నికలలో గెలిపించి ఎరిక్షన్‌బాబును ఎమ్మెల్యేగా, చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేయాలని కోరారు. జరగనున్న ఎన్నికల్లో కార్యకర్తలంతా సైనికుల్లా పని చేయాలని సూచించారు. అనంతరం రవీంద్రను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బివి సుబ్బారెడ్డి, పూలసుబ్బయ్య, కందుల నారాయణ రెడ్డి, రమణమ్మ, కాశయ్య, కంచర్ల సత్యనారాయణ గౌడ్, యల్లయ్య, గురిజేపల్లి జిలాని, అడుసుమల్లి రామచంద్రయ్య, కాయకాకుల సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

అర్ధవీడు: అర్ధవీడు మండలం మాగుటూరు పంచాయతీలో తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గిద్దలూరు టీడీపీ ఇన్‌ఛార్జి, మాజీ

యర్రగొండపాలెంలో జెండా ఎగరేస్తున్న డాక్టర్ మన్నె రవీంద్ర

ఎమ్మెల్యే, ముత్తుముల అశోక్‌రెడ్డి ఆదేశాల మేరకు అర్ధవీడు మండల అధ్యక్షులు బండ్లమూడి ఆంజనేయులు యాదవ్ ఆధ్వర్యంలో అర్ధవీడు మండలంలోని మాగుటూరు పంచాయతీలో తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం అర్ధవీడు మండలంలో జయహో బీసీ కార్యక్రమం నిర్వహించారు.

గిద్దలూరు: తెలుగు రాష్ట్రాల్లోని బడుగు, బలహీన వర్గాల కోసం అన్న నందమూరి తారకరామారావు స్థాపించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని టీడీపీ గిద్దలూరు ఇన్‌ఛార్జి ముత్తుముల అశోక్‌రెడ్డి వ్యాఖ్యానించారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ వేడుకలను పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్‌రెడ్డి జెండా ఆవిష్కరించిన అనంతరం ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నారని అన్నారు. టీడీపీ నాయకులు సయ్యద్ శానేశావలి, పందీటి రజని బాబు, మార్తాల సుబ్బారెడ్డి, బుడతా మధుసూదన్ యాదవ్ పాల్గొన్నారు.

సార్వత్రిక ఎన్నికలకు పటిష్ట భద్రత: ఎస్ఐ

ప్రజాశక్తి-పుల్లలచెరువు

మాట్లాడుతున్న ఎస్ఐ ఫాతిమా

సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పుల్లలచెరువు మండలం లో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ ఫిరోజ్ ఫాతిమా తెలిపారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ కొత్త వ్యక్తులు సంచరించినా, అక్రమంగా సారా, లిక్కర్, గంజాయి, మత్తు పదార్థాలు అమ్మినా, అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ర్యాలీలు ఏర్పాటు చేసినా, ఓటర్లను ప్రలోభపెట్టే విధంగా డబ్బులు, మద్యం, ఇతర వస్తువులు పంపిణీ చేసినా చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే కులాలు, మతాల పేరుతో ఓటర్ల వద్ద భయపడేలా ప్రసంగాలు చేసినా ప్రజలు సమాచారం ఇవ్వాలన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలన్నారు.

కరపత్రాలు పంపిణీ చేస్తున్న చంద్రశేఖర్

'జగనన్నను మళ్లీ సిఎంను చేయాలి'

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ తెలిపారు. శుక్రవారం ఆయన మండలంలోని మొగుళ్లపల్లి పంచాయతీ పరిధిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తాటిపర్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ అనేక సంక్షేమ పథకాలను మహిళల పేరిట అందజేసిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని తెలిపారు. మళ్లీ ముఖ్యమంత్రిగా ఆయననే గెలిపించుకుందామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఎన్నో పథకాలతో మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పిస్తున్న జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దొంతా కిరణ్ గౌడ్, జడ్పిటిసి చేదూరి విజయభాస్కర్, మొగుళ్లపల్లి సర్పంచ్ కర్నాటి వెంకటేశ్వర్‌రెడ్డి, ఎంపిటిసి హరిబాబు నాయక్, మండల కన్వీనర్ కొప్పర్తి ఓబుల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెంలోని వినుకొండ రోడ్డులో ముస్లిం యూత్ సొసైటీ అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్ ఆధ్వర్యంలో ఉచిత మంచినీటి చలివేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ముస్లిం మతపెద్దలు మౌలానా హిదయతుల్లా, మౌలానా మహమ్మద్ హుస్సేన్, మౌలానా జుబేర్ మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహం తీర్చేందుకు ముస్లిం యూత్ సొసైటీ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం శుభ పరిణామమన్నారు. ఈ కార్యక్రమంలో మొగల్ కరిముల్లా బేగ్, సుబ్బారెడ్డి, కొత్తమాసు సుబ్రహ్మణ్యం, కొత్తమాసు సురేష్, షేక్ మస్తాన్, షేక్ ఇలియాజ్, శ్రీరాములు, షేక్ చోటు, షేక్ షరీఫ్, షేక్ బాషా, షేక్ వలి, షేక్ యూనుస్, సయ్యద్ ముక్తియార్ పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభిస్తున్న దృశ్యం

ఎన్‌టిఆర్‌కు నివాళి

ప్రజాశక్తి-చీరాల

తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని పెంచుతూ పేద ప్రజల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేసే విధంగా ఆనాడు ఎన్టీ రామారావు టిడిపి పార్టీని స్థాపించి పేద ప్రజలకు అండగా నిలబడ్డాడని నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎం కొండయ్య అన్నారు. శుక్రవారం తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవం చీరాల బైపాస్ రోడ్డులోని టిడిపి కార్యాలయం వద్ద శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చీరాల తెలుగుదేశం, కూటమి కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి మద్దులూరి

టిడిపి జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి కొండయ్య

మాలకొండయ్య టిడిపి జెండాను ఆవిష్కరించి ఎన్టీఆర్ విగ్రహానికి నివాళుల ర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు గజవల్లి శ్రీను, సీనియర్ నాయకులు కౌతరపు జనార్ధన్, పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ అవినీతిని ప్రజలకు తెలపాలి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

వైసిపి ప్రభుత్వ అవినీతిని ప్రజలకు తెలియజేయాలని నియోజకవర్గ టిడిపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్‌బాబు తెలిపారు. శుక్రవారం యర్రగొండపాలెంలోని టిడిపి కార్యాలయంలో క్లస్టర్-2 ఇన్‌ఛార్జి కంచర్ల సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో క్లస్టర్ పరిధిలోని యూనిట్, బూత్ ఇన్‌ఛార్జులు, ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. టీడీపీ హయాంలో చంద్రబాబు చేసిన అభివృద్ధిని ప్రజలకు తెలియజేయాలన్నారు. సూపర్ 6, భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం ద్వారా చంద్రబాబు ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించాలన్నారు. భవిష్యత్తు కార్యాచరణపై ప్రణాళికను తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ చేకూరి సుబ్బారావు, నాయకులు చిట్టేల వెంగళరెడ్డి, మంత్రూ నాయక్, శ్రీశైలపతి నాయుడు, వేగినాటి శ్రీనివాస్, బోడా చెన్నవీరయ్య, కామేపల్లి వెంకటేశ్వర్లు, కిశోర్, మహిళా నాయకురాలు రవణమ్మతో పాటు కూటమి నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న గూడూరి ఎరిక్షన్‌బాబు

గూడేల్లో భవిష్యత్తు గ్యారెంటీ నిర్వహిస్తున్న ఎరిక్షన్‌బాబు

గిరిజన గూడేల్లో 'భవిష్యత్తుకు గ్యారెంటీ'

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం మండలంలోని గంజివారిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని చెన్నుపల్లి, శాంతినగర్, గాంధీనగర్‌లలో శుక్రవారం టిడిపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్‌బాబు ఆధ్వర్యంలో సూపర్-6, బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గూడూరి ఎరిక్షన్‌బాబు మాట్లాడుతూ జగన్‌రెడ్డి ప్రభుత్వంలో రాష్ట్రం అభివృద్ధిలో 30 ఏళ్ళ వెనుకకు పోయిందన్నారు. ఐదేళ్ల పరిపాలన చేసి రాజధాని లేని రాష్ట్రంగా చేశారన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే టిడిపి అధికారంలోకి రావాలన్నారు. చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇంటింటికీ తిరిగి చంద్రబాబు ప్రభుత్వంలో గిరిజనులకు చేసిన అభివృద్ధి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ చేకూరి సుబ్బారావు, నాయకులు చిట్టేల వెంగళరెడ్డి, మంత్రూనాయక్, శ్రీశైలపతి నాయుడు, వేగినాటి శ్రీనివాస్, బోడా చెన్నవీరయ్య, కామేపల్లి వెంకటేశ్వర్లు, కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

బిఎస్‌పి పార్లమెంటు అభ్యర్థిగా జగన్మోహనరావు

ప్రజాశక్తి-చీరాల

బహుజన సమాజ్ పార్టీ బాపట్ల పార్లమెంట్ అభ్యర్థిగా విశ్రాంత ప్రొఫెసర్ డాక్టర్ డొక్కా జగన్మోహన రావును నియమిస్తున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బక్కా పరంజ్యోతి శుక్రవారం ప్రకటించారు. చీరాల పట్టణం విఠల్ నగర్‌కు చెందిన జగన్మోహన్‌రావు వీఆర్ఎస్ అండ్ వైఆర్ఎన్ కళాశాలలో ఇంటర్ మీడియట్, డిగ్రీ విద్య నభ్యసించారు. అనంతరం 1983–1989 నాగార్జున విశ్వవిద్యాలయంలో ఎంకాం, ఎంబీఏ, ఎల్ఎల్ బీ పూర్తిచేసి మచిలీపట్నంలో అధ్యాపకులుగా ఉద్యోగం చేశారు. అసోసియేట్ ప్రొఫెసర్‌గా, హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్‌గా వివిధ హోదాలలో ముప్పయ్ రెండు సంవత్సరాలు విధులు

బిఎస్‌పి బాపట్ల పార్లమెంట్ అభ్యర్థిగా జగన్మోహనరావు

నిర్వహించారు. 2012లో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నుంచి పీహెచ్డీ పట్టా పొందారు. విద్యార్థి నాయకుడిగా విద్యార్థుల సమస్యలపై పోరాటం చేశారు. పేద విద్యార్థుల కు ఫీజులు చెల్లించేవారు. బహుజన్ సమాజ్ పార్టీలో చేరి పార్టీ కార్యక్రమా లలో చురుకుగా పాల్గొంటు పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పార్టీకి తాను చేస్తున్న సేవలను గుర్తించి తనను పార్టీ బాపట్ల పార్లమెంట్ అభ్యర్థిగా బరిలోకి దింపిన బెహన్ జి మాయావతి, రాష్ట్ర అధ్యక్షులు బక్కా పరంజ్యోతికి ధన్యవాదాలు తెలియచేసుకుంటు న్నాను అన్నారు. ఎన్నికల్లో తన గెలుపునకు ప్రజలందరూ సహకరించాలని కోరారు.

బాధిత చిన్నారులకు సాయం అందజేత

ప్రజాశక్తి-కొమరోలు

ప్రకాశం జిల్లా గిద్దలూరు నియోజకవర్గంలోని బేస్తవారిపేట మండలం జగ్గంభొట్ల కృష్ణాపురం గ్రామానికి చెందిన ఇటీవలే తల్లిదండ్రులు కోల్పోయిన పిల్లలకు దివ్య హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ అండగా నిలిచింది. పిల్లలకు తమవంతు సాయంగా రూ.10 వేల విలువైన మూడు ఫ్యాన్లు, ఎలక్ట్రికల్ వస్తువులు, 25 కేజీల బియ్యం, దుప్పట్లు శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో దివ్య హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు లొక్కు శరత్‌బాబు, ఉపాధ్యక్షులు సీహెచ్ సునీల్, సెక్రటరీ కారుమంచి చిన్న పేరయ్య, కామూరి శివారెడ్డి, సంజీవని వృద్ధాశ్రమం నిర్వాహకులు ఓ రాజశేఖర్, రాజగోపాల్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సాయం అందిస్తున్న హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు

రీసర్వేతో తగ్గుతున్న భూవిస్తీర్ణం.!

రైతుల మొర ఆలకించని అధికారులు

ప్రజాశక్తి-మార్కాపురం

రెవెన్యూ శాఖలో భూ మాయాజాలాన్ని నిరోధించే పేరుతో ప్రభుత్వం జగనన్న శాశ్వత భూహక్కు మరియు భూరక్ష పథకాన్ని అమలులోకి వచ్చింది. భూ రక్షణ ఏమో తెలియదు గానీ... చాలా ప్రాంతాల్లో రైతులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రీ సర్వేతో ఉన్న భూమిని కోల్పోవాల్సి వస్తోందని కొందరు రైతులు వాపోతున్నారు. దాన్ని సవరించేందుకు అవకాశం లేకపోవడంతో కోల్పోయిన భూమిని ఎలా దక్కించుకోవాలో తెలియక అధికారుల చుట్టూ తిరిగినా బాధిత రైతుల మొర ఆలకించడం లేదు..



గంటా లక్ష్మినారాయణరెడ్డి

తర్లుపాడు మండలంలోని కలుజువ్వల పాడు పంచాయతీలోని ఓబాయపల్లి గ్రామంలో గంటా లక్ష్మినారాయణరెడ్డి నివాసం ఉంటున్నారు. ఆయనకు అదే ప్రాంతంలోని జంగంరెడ్డిపల్లి రెవెన్యూ ఇలాఖాలో సాగు భూమి ఉంది. ఆయనతో పాటు భార్య లక్ష్మిదేవి పేరుతో కూడా కొంత భూమి ఉంది. గత ఆరు మాసాల క్రితం భూముల రీ సర్వే జరిగింది. సర్వే అనంతరం మంజూరు చేసిన పట్టాదారు పాస్ పుస్తకాలు కూడా అందుకున్నారు. గంటా లక్ష్మినారాయణకు జంగంరెడ్డిపల్లి ఇలాఖాలో సర్వే నెంబరు 103/1లో 2.25 ఎకరాలు ఉంది. రీ సర్వేలో మాత్రం 38 సెంట్లు తక్కువతో 1.87 ఎకరాలు ఉన్నట్లు రికార్డుల్లో నమోదు జరిగింది. లక్ష్మినారాయణరెడ్డికి మరో సర్వే నెంబరు 93/3లో 1.17 ఎకరాలు కాగా రీ సర్వే అనంతరం 1.10 ఎకరాలు మాత్రమే ఉంది. ఇక్కడా 7 సెంట్ల భూమి తగ్గింది. ఆయన భార్య లక్ష్మిదేవికి అదే ఇలాఖాలో 104/1లో 1.15 ఎకరాల విస్తీర్ణం కాగా తాజా సర్వేలో మూడు సెంట్లు భూమి తక్కువగా చూపారు. సర్వేలో లోపం కారణంగా ఈ కొలతలు తేడా జరిగిందని బాధిత రైతు వాపోతున్నారు. తన భూమి తక్కువగా రికార్డుల్లో ఉందని, సాగులో మాత్రం పాత లెక్కల ప్రకారం ఉందని, దీన్ని సవరించాలని పదేపదే కార్యాలయాల చుట్టూ తిరిగినా ఫలితం లేకపోతోంది. మూడు నెలలుగా తర్లుపాడులోని తహశీల్దారు కార్యాలయం, మార్కాపురంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం, జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో స్పందనలో అర్జీలు అందించినా ఫలితం మాత్రం దక్కడం లేదు. రీ సర్వేతో ప్రయోజనం కలుగుతుందనుకుంటే.. తనకు అన్యాయం జరుగుతోందని బాధిత రైతు లక్ష్మినారాయణ రెడ్డి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు రీ సర్వేలో జరిగిన తప్పులను సవరించేందుకు చర్యలు తీసుకుంటే లక్ష్మినారాయణరెడ్డి లాంటి రైతులు ఎందరో ఇలాంటి సమస్యల నుంచి బయటపడతారని పలువురు రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

సమిష్టి కృషితో విజయం: కరణం

ప్రజాశక్తి-చీరాల

అందరూ సమిష్టిగా కృషి చేసి.. ప్రభుత్వం అందించిన పథకాలపై అవగాహన కల్పించి తన గెలుపునకు కషి చేయాలని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్ కోరారు. శుక్రవారం సాయంత్రం చీరాల మండలం, ఈపురుపాలెం పంచాయతీ పరిధిలో ముఖ్య నాయకులతో జరిగిన ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసీపీ అధికారంలోకి వస్తేనే మరిన్ని సంక్షేమ పథకాలు అమలవుతాయన్నారు. కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు ఆసాది అంకలరెడ్డి, చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, బిట్రా శ్రీనివాసరావు, ఎస్టీ సెల్ అధ్యక్షులు నల్లబోతుల రాజ్‌కుమార్, జిల్లా కార్యదర్శి బండారు శివపార్వతి, పాలపర్తి నాగేశ్వరరావు, మాచర్ల ఆంజనేయులు, బూదాటి భావనర్షి, దామర్ల శివయ్య, బండారు బాల, నందం భాస్కరరావు, మాజీ కోఆప్షన్ మస్తాన్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కరణం వెంకటేష్

గుడ్‌ఫ్రైడే ప్రార్థనలలో వెంకటేష్

గుడ్ ఫ్రైడే సందర్భంగా శుక్రవారం పట్టణంలోని జయంతిపేటలో లూథరన్ చర్చి వద్ద జరిగిన ప్రత్యేక ప్రార్థనలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్ పాల్గొన్నారు.

మార్కాపురం వైద్యశాలలో కిడ్నీ బాధితురాలు మృతి

ప్రజాశక్తి-మార్కాపురం

స్థానిక జిల్లా వైద్యశాలలో కిడ్నీ వ్యాధిగ్రస్తురాలు గుర్రం పద్మావతి(50) వైద్య సేవలు పొందుతూ అకస్మాత్తుగా విద్యుత్ సరఫరా లేకపోవడం వల్ల వైద్య సేవలు నిలిచి గురువారం మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. మార్కాపురం పట్టణంలోని కోనేటి వీధికి చెందిన గుర్రం పద్మావతి గత ఐదు సంవత్సరాలుగా కిడ్నీ వ్యాధికి సంబంధించిన వైద్య సేవలు పొందుతున్నట్లు తెలిపారు. అందులో భాగంగా ప్రతిరోజు మార్కాపురం జిల్లా వైద్యశాలలో డయాలసిస్ చేయించుకుంటోంది. గురువారం కూడా డయాలసిస్ చేయించుకుంటుండగా కరెంటు పోయింది. ఈ నేపథ్యంలో ఆమె మృతిచెందింది. సాధారణంగా వ్యాధి తీవ్రత పెరగడం వల్లనే ఆమె మృతి చెందిందని వైద్యులు తెలిపారు.

ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వాలంటీర్ సస్పెన్షన్

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

నగరంలోని నెహ్రూనగర్ సచివాలయం పరిధిలో పనిచేస్తున్న వార్డు వాలంటీర్ టి.అజయ్ బాబును సస్పెండ్ చేస్తూ నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.జస్వంతరావు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఎన్నికల నియమావళికి వ్యతిరేకంగా వాలంటీర్ అజయ్‌బాబు ఈ నెల ఇరవై ఆరో తేదీన ఆ డివిజన్‌లో జరిగిన వైసిపి ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ విషయంపై తెలుగుదేశం పార్టీ నాయకులు పి.అనిల్‌కుమార్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. విచారణ జరిపిన కమిషనర్ వాలంటీర్ అజయ్‌బాబు వైసిపి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నట్లు ధ్రువీకరించుకున్నారు. దీంతో సదరు వాలంటీర్‌ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. అతని వద్ద ఉన్న సెల్‌ఫోన్, బయోమెట్రిక్ స్వాధీనం చేసుకొని వేరే వాలంటీర్‌కు ఇవ్వాలని ఆదేశించారు.

అడుగంటుతున్న చెరువులు

బోర్లకు అందని భూగర్భ జలాలు

ప్రజాశక్తి-భట్టిప్రోలు

ఈ ఏడాది రబీ సీజన్లో సాగునీటి కాలువలకు ప్రభుత్వం నీటిని నిలిపివేయడంతో తీవ్ర ఎండల ప్రభావం కారణంగా చెరువులు సైతం ఒట్టిపోతున్నాయి. ఇప్పటికే భట్టిప్రోలు మండలంలో అద్దేపల్లి సాలి చెరువు, వేమవరం, పల్లికోన, ఐలవరం వంటి గ్రామాల్లో ఉన్న చెరువులు రోజుకో రకంగా నీరు కిందకు దిగిపోయి అడుగంటుతున్నాయి. మార్చిలోనే చెరువులు ఈ విధంగా అడుగంటుతుంటే అటు పశువులకు, ఇటు ప్రజల దాహార్తిని తీర్చడానికి ఏర్పాటు చేస్తున్న బోర్ల ద్వారా వాటర్ షెడ్లు సైతం నీరు అందక ఇబ్బంది పడే పరిస్థితి నెలకొంది. పంటలు పూర్తి కాగానే రైతులు తమ పశువులను మేపుకోవటానికి పొలాల్లోకి పెడుతూ ఉంటారు. ఈ క్రమంలో సమీపంలో ఉన్న చెరువులలో పశువులు దాహార్తిని తీర్చుకుంటూ ఉంటాయి. ఇలాంటి తరుణంలో కొన్ని ప్రాంతాల్లో చెరువులు పూర్తిగా ఎండిపోయాయి. పొలాలకు వెళ్లే పశువులు తాగటానికి నీరు లేక రైతులు పూర్తిస్థాయిలో పశువులను పొలాల్లో మేపుకునే పరిస్థితులు లేవు. సుమారు ఏడు ఎకరాలకు పైగా ఉన్న ఐలవరం పైడమ్మ చెరువు సుమారు 15 అడుగుల లోతు నీరు ఉంటుంది. ఈ నీరు పూర్తిగా తగ్గిపోయి అడుగంటి నాలుగైదు అడుగులకు చేరింది. ఇప్పటికే చిన్న చిన్న చెరువులు పూర్తిగా ఎండిపోగా ఉన్న కీ చెరువు కూడా అడుగంటితే పశువులకు నీరు లేకపోవడమే కాక చేతిపంపులు కూడా నీటిని సరఫరా చేయలేకపోతున్నాయని ఆవేదన చేస్తున్నారు. సుమారు 35 డిగ్రీల నుండి 38 డిగ్రీల వరకు ప్రస్తుతం ఎండలు కాస్తుండగా సాగునీటి కాలువలు లేకపోవడంతో బోర్లు పనిచేయక భూగర్భ జరాలు అందకపోవటంతో ఆ గ్రామాల్లో రక్షిత మంచినీటి పథకం ద్వారా సరఫరా చేసే నీరు పూర్తిస్థాయిలో ప్రజలకు దాహార్తి తీర్చలేకపోతున్నాయని ఆ గ్రామాల ప్రజాప్రతినిధులు పేర్కొంటున్నారు. ఇప్పటికే రబీ సీజన్లో రైతులు సాగు చేసిన జొన్న, మొక్కజొన్న పంట కాలువలకు నీటి విడుదల లేకపోవడంతో పూర్తిగా ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయిన పరిస్థితి కూడా ఉంది. ఇప్పటికే అనేక గ్రామాల్లో నివాస గహాల వద్ద ఏర్పాటు చేసుకున్న చేతిపంపులు నీరు రాక ఒట్టిపోతున్నాయని ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు. పరిస్థితి ఇప్పుడే ఇలా ఉంటే ఏప్రిల్, మే నెలలో ఏ విధంగా ఉంటుందోనని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఐలవరంలో అడుగంటిన చెరువు

సొమ్ము చేసుకుంటున్న పాటదారులు

సుమారు 7.70 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న మైలవరం పైడమ్మ చెరువులో గత మూడేళ్ల క్రితం చేపల వేలం పాటకు దేవాదాయ శాఖ అధికారులు కేటాయించారు. ఈ ఏడాదితో పాటదారుని కాలవ్యవధి పూర్తి కావస్తుండటంతో ముందుగానే తెలుసుకున్న పాతదారుడు నీటిని మొక్కజొన్న సాగు చేసిన రైతులకు విక్రయించి సొమ్ము చేసుకున్నారు. ఎకరాకు ఒకసారికి వెయ్యి రూపాయలు చొప్పున సుమారు 50 ఎకరాల విస్తీర్ణంలో ఈ చెరువులో నీటిని రైతులు వినియోగించుకుని పంటలను కాపాడుకోగా పాటదారునికి మాత్రం కాసుల పంట కురిసింది. పాటకాలం పూర్తి కావడంతో నీటిని బయటకు తోడి చేపలు పట్టుకొని చెరువును ఖాళీ చేసి దేవాదాయ శాఖ అధికారులకు అప్పగించాల్సి ఉంది. కానీ రైతులకు విక్రయించటం వల్ల నీటిని బయటకు తోడే పని లేకుండా రైతులే తోడుకోవటం వల్ల అదనంగా లక్ష రూపాయలు పాతదారునికి ఆదాయం కూడా లభించినట్లయ్యింది. దీని కారణంగా చెరువు పూర్తిగా ఒట్టిపోయి పశువులకు కూడా నీరు లేకుండా పోయిందని ఆ ప్రాంత వాసులు వాపోతున్నారు.

రూ.1.88 లక్షల నగదు పట్టివేత

ప్రజాశక్తి-త్రిపురాంతకం

త్రిపురాంతకం మండలం మేడేపి టోల్ ప్లాజా వద్ద గురువారం చేపట్టిన తనిఖీల్లో రూ.1.88 లక్షల నగదు పట్టుకున్నట్లు ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి వీరదాసు సుధాకర్ తెలిపారు. పల్నాడు జిల్లా నుంచి కర్నూలు వైపు వెళుతున్న కారును తనిఖీలు చేయగా నగదు పట్టుబడిందని తెలిపారు. సరైన పత్రాలు లేకపోవడంతో స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేశామన్నారు. ఈ నగదుపై దర్యాప్తు చేస్తున్నట్లు ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి తెలిపారు.

సామాజిక మాధ్యమాల్లో

అసత్యాలను ప్రచారం చేస్తే కఠినచర్యలు

- వాట్సాప్ ఇతర గ్రూపుల్లో తప్పుడు సమాచారం వస్తే గ్రూప్ అడ్మిన్‌దే బాధ్యత...

- ఎస్పీ వకుల్‌జిందాల్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

సామాజిక మాధ్యమాలలో నిరాధారమైన, అసత్యాలను ప్రచారం చేస్తే చట్ట ప్రకారం వారిపై కఠినచర్యలు తీసుకుంటామని ఎస్పీ వకుల్‌జిందాల్ హెచ్చరించారు. శుక్రవారం జిల్లా ఎస్పీ సోషల్‌మీడియాలో పోస్ట్ చెయ్యకూడని అంశాల గురించి, వాట్సాప్, టెలిగ్రామ్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, ఇతర గ్రూపులలోని అడ్మిన్ లు వ్యవహరించవలసిన తీరును గురించి, వ్యక్తిగత దూషణలు, ట్రోలింగ్‌లు, తప్పుడు వార్తల ప్రచారాలకు పాల్పడే వారిపై తీసుకొనే చర్యల గురించి వివరించారు. ఎస్పీ మాట్లాడుతూ త్వరలో జరగబోతున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున సామాజిక మాధ్యమాలలో వ్యక్తిగత దూషణలు, ట్రోలింగ్లు, తప్పుడు వార్తల ప్రచారాలకు పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. సామాజిక మాధ్యమాలపై నిఘా ఉంచడం కోసం పోలీస్ శాఖలోని ఐటి కోర్ విభాగంలో నిష్ణాతులైన పోలీస్ అధికారులు, సిబ్బందితో ప్రత్యేక బందాన్ని ఏర్పాటు చెయ్యడం జరిగిందన్నారు. సరైన సమాచారం లేకుండా ప్రజలను తప్పుదోవ పట్టించేలా నిరాధార పోస్టులు, వార్తలు సామాజిక మాధ్యమాలలో ఉంచినా, ప్రచారం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఎస్పీ వకుల్‌జిందాల్

వాట్సాప్,టెలిగ్రామ్,ఫేస్ బుక్, ఇంస్టాగ్రామ్, ట్విటర్ (ఎక్స్) మరియు ఇతర గ్రూపులలో ఎవరైనా ఏదైనా అనాలోచిత, తప్పుడు సమాచారం, బెదిరింపులకు పాల్పడేవి పోస్ట్ చేస్తే దానికి పూర్తి బాధ్యత గ్రూప్ అడ్మినే వహించాల్సి వస్తుందన్నారు. కనుక గ్రూప్‌లో యాడ్ చేసే ప్రతి సభ్యుడు గురించిన వివరాలు అడ్మిన్‌కి తప్పనిసరిగా తెలిసి ఉండాలన్నారు. ప్రతి పోస్టులను అడ్మిన్ పరిశీలించాలని, వివాదస్పద పోస్టులు, కామెంట్లు ఎవరైనా చేస్తే వెంటనే అడ్మిన్ వాటిని డిలీట్ చేయాలన్నారు. ఎవరైనా సభ్యులు అభ్యంతరకర పోస్టింగ్‌లు చేసిన, అభ్యంతరకరంగా ప్రవర్తించిన వెంటనే వారిని గ్రూప్ నుండి తొలగించాలన్నారు. అభ్యంతర, ఫేక్ న్యూస్, వదంతులు ప్రచారం చేసే వారి గురించి స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వవలసిన బాధ్యత గ్రూప్ అడ్మిన్ పై ఉంటుందన్నారు. వివాదస్పద పోస్టింగ్ సంబంధించి అడ్మిన్ చర్యలు తీసుకోకుంటే వారిపై ఐ.పి.సి సెక్షన్ 153 ఏ, సంబంధిత చట్టాల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. దేశ భద్రతకు ముప్పు కల్గించేవి, కుల, మత, వర్గ పోరుకు దారితీసేవి, రాజకీయ విద్వేషాలు రెచ్చగొట్టేవి, తప్పుడు సమాచారం, అసభ్యకర, అభ్యంతర, నేరపూరితమైన బెదిరింపులకు పాల్పడేవి, వ్యక్తిగత పరపతి, మనోభావాలు దెబ్బతీసే విధంగా మార్ఫింగ్ చేసిన ఫొటోలు, వీడియోలు, ప్రజలను తప్పుదారి పట్టించే సమాచారం ఇతరులకు ఎట్టి పరిస్థితిలో షేర్ చేయకూడదని సూచించారు. అభ్యంతరకర పోస్టింగులకు సంబంధించిన సమాచారం తెలిస్తే హెల్ప్‌లైన్ నెం.83338 13228కు సమాచారం ఇవ్వాలన్నారు.